నవతెలంగాణ

మహబూబ్‌నగర్

శనివారం | డిసెంబర్ 30, 2023 | www.navatelangana.com

పేద పిల్లలకు సేవ చేయడమే నా సంకల్పం



నవతెలంగాణ -జడ్చర్ల

జడ్చర్ల కేంద్రంలోని విజయభారతి సేవా ట్రస్ట్(అనురాగిని బాల కల్యాణ ఆశ్రమం)లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద పిల్లలకు సేవ చేయడమే నా సంకల్పమని అన్నారు. అలాగే విజయభారతి సేవా ట్రస్ట్ అభివృద్ధి చెందేలా అన్ని విధాలుగా కృషి చేస్తానని తెలిపారు.

నూతన పరిపాలన విధానానికి నాంది

నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రారంభించారు సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రజలకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి అనునిత్యం వారికి సేవలందిస్తా అన్నారు.అలాగే జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తానని అన్నారు. దొరల పాలన నుంచి ప్రజలు విముక్తి పొంది ప్రజా పాలనను ఎంచుకున్నారని అన్నారు.రాష్ట్ర అభివృద్ధిలో జడ్చర్ల నియోజకవర్గం ను ముందంజలో నడిపిస్తానని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాంగ్రెస్ చెప్పింది అమలు చేస్తుంది



బాలానగర్ : గ్రామంలోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాజాపూర్ మండలంలోని రంగారెడ్డి గూడ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యేఅనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు...సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎలక్షన్ సమయంలో మీకు ఇచ్చిన మాట ప్రకారం అధికారులను మీ సమస్యల పరిష్కారానికి మీ గ్రామానికి తీసుకొచ్చానని అన్నారు...కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 గ్యారంటీలలో ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు.. మిగతా గ్యారంటీలకు కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజల సమస్యల పరిష్కారానికై దరఖాస్తులను స్వీకరిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శశికళా రెడ్డి తాసిల్దార్ వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ- హన్వాడ

మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ మండల కమిటీని అంబేద్కర్ విగ్రహం దగ్గర సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దక్షిణ తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మల్లె పోగు శ్రీనివాస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెద జంబులయ్య , రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న హాజరై మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎస్సీ వర్గీకరణ సాధన మాదిగ మాదిగ ఉప కులాల సంక్షేమం కోసం పోరాటం చేయాలని వచ్చే నెల 27న జిల్లా సదస్సును మహబూబ్‌నగర్లోని అంబేద్కర్ కళాభవన్ లో నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి మండల ంలోని ఆయా గ్రామాల నుంచి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు రావుల శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండయ్య మండల ప్రధాన కార్యదర్శి దస్తయ్య, ఉపాధ్యక్షులు రాములు,కార్యదర్శి తిరుపతి జిల్లా నాయకులు మెట్టు ఆంజనేయులు, బాలకృష్ణయ్య రాజు ,వెంకటేష్, కిందింటి గంగయ్య మురళి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని సాతాపూర్ గ్రామానికి చెందిన చౌట ఆంజనేయులు భార్య సరిత కు ఒక కూతురు ఉందని చౌట సరితకు ఒక కిడ్నీ పనిచేయకపోవడంతో తన పనిని తాను చేసుకోలేక ఉన్న ఒక కూతురిని చదివించలేక భర్త సంపాదనంచే సరిపోక కష్టాలను ఎదుర్కొంటు జీవితం గడుపుతురని అలాగే సరిత కూతురు హైమావతి అదే గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి చదువుతుంది తల్లికి చేతకాకపోవడంతో ఇంటి పనులు చేస్తూ చదువును ఆపివేసింది అన్న విషయం తెలిసిన బర్రె లక్క అలియాస్ శిరీష వెంటనే స్పందించి సాతాపూర్ గ్రామంలోని బాధితురాలు ఇంటికి వెళ్లి పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసింది. తనలాగే దాతలు ఆపదలో ఉన్న సరితకు ఆర్థిక సాయం చేసి కిడ్నీ ఆపరేషన్ సక్సెస్ చేసి కూతురు హైమావతి చదువుకు సహకరించాలని ఆమె కోరారు. తమ పరిస్థితిని తెలిసి ఒక ఆడకూతురుగా తన కిడ్నీకి సహాయం చేసిన శిరీషకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆదివారం శోభ యాత్ర

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జనవరి 22వ తేదీన అయోధ్యలో రామ మందిర నిర్మాణ ప్రారంభం పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలో శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్రం అధ్యక్షులు మద్ది ఆదిరెడ్డి తెలిపారు. శుక్రవారం తెలంగాణ చౌరస్తాలోని బ్రహ్మంగారి మటపంలో విలేకరులతో మాట్లాడుతూ 500 ఏళ్ల పోరాటం 400 కరసేవకుల ప్రాణ త్యాగాల అనంతరం అయోధ్యలో రామ మందిర నిర్మాణం పూర్తి చేసుకున్నదని తెలిపారు. రాముని యొక్క చరిత్రను ప్రచారం చేసే ఉద్దేశంతో ఆదివారం తూర్పు కమాన్ నుండి శోభాయాత్ర ప్రారంభిస్తున్నామని తెలిపారు. రామ్ మందిర్ చౌరస్తా పాన్ చౌరస్తా మీదుగా గడియారం పాత బస్టాండ్ తెలంగాణ చౌరస్తా నుండి ఎల్లమ్మ దేవాలయం వరకు ఈ శోభాయాత్ర సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందు పరిషత్ జిల్లా కార్యదర్శి నరేందర్ స్వరాజ్యం లక్ష్మారెడ్డి మయూర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.



నిరుపేద కుటుంబాలకు ఆసరా కల్యాణ లక్ష్మి.

నవతెలంగాణ - జడ్చర్ల

నిరుపేద కుటుంబాలకు ఆసరా షాది ముబారక్, కల్యాణ లక్ష్మి అని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. జడ్చర్ల కేంద్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి. పంపిణీ చేశారు. కార్యక్రమంలో లబ్ధిదారులు మరియు ఎమ్మార్వో మరియు మున్సిపల్ కమిషనర్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పార్లమెంటు ఎన్నికలపై నజర్

- ఎంపీ ఎన్నికలకు సిద్ధమౌతున్న పార్టీలు
- బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నుంచి పోటీకి ఆసక్తి
- శాసన సభ ఎన్నికల గెలుపుతో దూకుడుమీదున్న కాంగ్రెస్





నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎన్నికలకు రాజకీయ పార్టీలు సిద్ధం అవుతున్నాయి. శాసన సభ ఎన్నికల్లో ఏడు అసెంబ్లీ సీట్లకుగాను ఐదు గెలిచిన కాంగ్రెస్.. పార్లమెంటు స్థానాన్ని కూడా దక్కించుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. పాలమూరు కంటే కందనూలులో కాంగ్రెస్ బలహీనంగా ఉంది. అదేవిధంగా.. అలంపూర్, గద్వాల అసెంబ్లీ నియోజకవర్గాల్లో గెలిచిన బీఆర్ఎస్ కూడా ఎంపీ స్థానంపై గట్టి పట్టేపడుతోంది. గత ఎన్నికల్లో వచ్చిన సీట్లు.. సామాజికంగా ఉన్న బలాన్ని అంచనా వేసి పోటీకి వ్యూహ రచన చేస్తున్నారు.

నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం ఎస్సీలకు కేటాయించారు. ఈ పార్లమెంటు నియోజకవర్గంలో గద్వాల, అలంపూర్, వనపర్తి, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఇందులో అలంపూర్, అచ్చంపేట ఎస్సీ నియోజకవర్గాలు. ఎస్సీ నియోజకవర్గం కావడం చేత చాలాసార్లు బయటివాళ్లనే పోటీలో నిలబెట్టారు. 2019 పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి మాజీ ఎమ్మెల్యే పోతుగంటి రాములు గెలుపొందారు. ఈయనకు 4,99,672 ఓట్లు రాగా, కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన మల్లు రవి 3,09,924 ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. బీజేపీ నుంచి బంగారు శృతి 1,29,021 ఓట్లతో మూడో స్థానానికి పరిమితం అయ్యారు. బీఆర్ఎస్ అభ్యర్థి పోతుగంటి రాములు తప్ప మిగతా వారు బయటి జిల్లాలకు చెందిన వారే. 2014లో కాంగ్రెస్ నుంచి నంది ఎల్లయ్య పోటీ చేశారు. ఈయన 420075 ఓట్లతో మొదటి స్థానంలో నిలిచారు. టీఆర్ఎస్ అభ్యర్థి మంద జగన్నాథం 403399 ఓట్లతో రెండో స్థానంలో ఉన్నారు. టీడీపీ నుంచి పోటీ చేసిన బక్కని నర్సింహ్మ 1,83,352 ఓట్లతో మూడో స్థానానికి పరిమితమయ్యారు. 2009లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన జగన్నాథం 4,22,745 ఓట్లతో గెలుపొందారు. టీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన గువ్వల బాలరాజు 37,49,778 ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. ఇదిలా ఉండగా.. వచ్చే ఏడాది మేలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో పలువురు ఆశావాహులు టికెట్ల కోసం అప్పడే పావులు కదుపుతున్నారు.

కాంగ్రెస్ నుంచి మల్లు రవి బరిలో ఉంటారనే ప్రచారం జరుగుతోంది. అతను ఒకసారి ఎంపీగా, ఎమ్మెల్యేగా గెలిచారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో పార్లమెంట్ స్థానంలోనూ గెలుస్తామన్న ధీమాతో ఉన్నారు. ఇక బీఆర్ఎస్ నుంచి ప్రస్తుత ఎంపీ పోతుగంటి రాములుకు మళ్లీ అవకాశం ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. అయితే, మొన్న జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అనుకూలంగా లేదన్న ప్రచారం ఉంది. దీంతో ఈసారి అచ్చంపేట ఎమ్మెల్యేగా ఓడిన గువ్వల బాలరాజుకు కూడా అవకాశం ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. బీజేపీ నుంచి గతంలో బీజేపి జాతీయ అధ్యక్షులు బంగారు లక్ష్మణ్ కూతురు శృతి గత ఎన్నికల్లో ఎన్నికల్లో ఏమాత్రం ప్రభావితం చూపలేకపోయారు. అందుకే స్థానిక నాయకుడు అచ్చంపేట నుంచి బీజేపి తరఫున పోటీ చేసి ఓడిపోయిన దేవని సతీష్‌మాదిగ బరిలో ఉంటారనే ప్రచారం ఉంది. ఇతను స్థానిక నాయకుడేగాక అనేక ఉద్యమాలతో సంబంధాలు ఉన్నాయి. ఈ సారి ఎన్నికల్లో త్రిముఖ పోటీ నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి.

లబ్ధిదారులు అన్ని కాలమ్స్ నింపే విధంగా చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ జి రవి నాయక్



నవతెలంగాణ- హన్వాడ

ప్రజా పాలనలో లబ్ధిదారులు సమర్పించే దరఖాస్తులలో అన్ని కాలమ్స్ నింపే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి రవి నాయక్ అన్నారు ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన హన్వాడ మండలం లోని కంకర ఎల్లం పై తండాల్లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలలో పాల్గొన్నారు దరఖాస్తులు సమర్పించేందుకు వచ్చిన లబ్ధిదారులతో ఆయన ముఖాముఖి మాట్లాడడమే కాకుండా దరఖాస్తు ఫారాలను పరిశీలించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులు ఆయా గ్యారెంటీ ల కింద లబ్ధి పొందేందుకు నింపిన ఫారాలను పరిశీలిస్తూ అన్ని కాలం సూర్తిగా నింపే విధంగా అధికారుల కు సలహాలు సూచనలు ఇవ్వాలని అవసరమైతే దరఖాస్తు నింపి ఇవ్వాలని తెలిపారు. రేషన్ కార్డుల కోసం ప్రత్యేకంగా నమోదు చేసుకోవాలని, దరఖాస్తు ఫారంలో ఉన్న ఐదు గ్యారంటీలు కాకుండా ఇతర సమస్యలపై వచ్చే దరఖాస్తులకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి దానిద్వారా స్వీకరించాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులకు రాసిది ఇవ్వాలన్నారు. పూర్తి వివరాలు ఫోన్ నెంబర్ తో సహా నమోదు చేసుకోవాలని తెలిపారు. రేషన్ కార్డులు పెన్షన్లు రైతు భరోసా మహాలక్ష్మి దరఖాస్తులు సమర్పించేందుకు వచ్చిన దరఖాస్తుదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ధనంజయ గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరు సూత్రాల పథకం పకడ్బందీగా జరగాలి

నవతెలంగాణ - బాలానగర్

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు సూత్రాల పథకం పకడ్బందీగా జరగాలని ప్రజా ప్రతినిధుల ఆదేశాల అనుసారం అధికారులు తప్పులు దొరలకుండా చూసేందుకు సెంటర్లను పరిశీలిస్తున్నారు.శుక్రవారం బాలానగర్ మండల పరిధిలోని హేమాజీపూర్ గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో కృష్ణారావు, ఏపీఎం నాగరాజు దరఖాస్తులను పరిశీలిస్తున్నారు.దరఖాస్తు తీసుకున్న తర్వాత తప్పనిసరిగా లబ్ధిదారునికి రసీదు ఇవ్వాలని సూచిస్తున్నారు.దరఖాస్తు ఫారంలో ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ఎంట్రీ చేయాలన్నారు. ఎలాంటి కొట్టివేతలు లేకుండా ఆచితూచి ఫారాన్ని నింపాల్సిందిగా కోరారు. గ్రామంలో ఎన్ని రేషన్ కార్డులు ఉన్నాయో అన్ని దరఖాస్తు ఫారాలు వచ్చినట్లు ఆయా గ్రామ పంచాయతీలకు పంపినట్ల ఎంపీడీవో కృష్ణారావు తెలిపారు. బాలానగర్ మండలంలో మూడు విడుదలగా జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులు పర్యవేక్షిస్తున్నారు.



చెంచు పెంటల ప్రజలకు సుస్థిరమైన జీవనోపాధికి ప్రణాళికలు సిద్ధం : కలెక్టర్

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ జిల్లాలోని చెంచుల జీవనోపాదులు మెరుగుపరిచేందుకు పిఎమ్ జన్మాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ పథకం ద్వారా లబ్ధి చేకూరించేలా చెంచుల సుస్థిరమైన జీవనస్థితిగతుల పూర్తిస్థాయి వివరాలను సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు.శుక్రవారం సాయంత్రం మన్ననూర్ ఐటిడిఏ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి చీఫ్ మేనేజర్ భాగ్యరాజ్ తో కలిసి చెంచుపెంటల స్థితిగతులు, ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ ద్వారా గృహాలు మరియు నివాసాలను సురక్షిత గృహాలు, స్వచ్ఛమైన తాగునీరు మరియు వంటి ప్రాథమిక సౌకర్యాలు పారిశుధ్యం, విద్య ఆరోగ్యం మరియు పోషణకు మెరుగైన ప్రాప్యత, రహదారి మరియు టెలికాం కనెక్టివిటీ మరియు స్థిరమైన జీవనోపాధి అవకాశాల 11 అంశాలపై జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ......కేంద్ర ప్రభుత్వం ద్వారా చెంచులకు సుస్థిర గృహాలు పరిశు ద్ధమైన త్రాగునీరు విద్య ఆరోగ్యం పోషకాహారం రోడ్లు టెలికం కనెక్టివిటీ లాంటి 11 అంశాలను ఏర్పాటు చేసేందుకు ప్రధానమంత్రి జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం వసతులను కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రతి చెంచు చెంచు కుటుంబంలోని ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు, ఆయుష్మాన్ భారత్ కార్డు ఉండేలా చూడాలన్నారు.గిరిజన చెంచు ప్రజలు అటవీ ప్రాంతాలలోని కుటుంబాలు, ఆవాసాలను రహదారులు, టెలి కవ- మ్యూనికేషన్లు, విద్యుత్, సురక్షిత గృహాలువంటి ప్రాథమిక సౌకర్యాలతో అనుసంధానించే ప్రణాళిక రూపొందించి భారత ప్రభుత్వానికి నివేదికలను అందించే ప్రణాళికలపై ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా చెంచు ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం, పోషణల మెరుగైన లభ్యతసహా సుస్థిర జీవనోపాధి అవకాశాలు కల్పించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు.వీటితోపాటు కేంద్ర ప్రభుత్వంలోని 9 మంత్రిత్వశాఖల పరిధిలోగల 11 ప్రస్తుత కార్యక్రమాల సమన్వయంతో ఈ కార్యక్రమం అమలు చేయబడుతుందన్నారు. అందులో'పిఎంజిఎస్'వై, పిఎంజిఎవై, జల్ జీవన్ మిషన్ తదితరాలన్నిటినీ మారుమూల ఆవాసాలు వర్తింపజేసేలా కొన్ని పథకాలను అమలు చేసేలా ప్రణాళికలను రూపొందించి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

దీంతోపాటు 'పిఎంజెఎవై చెంచు ప్రజల ఆరోగ్య రక్తహీనత వ్యాధి నిర్మూలన, క్షయ నిర్మూలన, వందశాతం రోగనిరోధక టీకాలు, పిఎం సురక్షిత మాతృత్వ యోజన, పిఎం మాతృ వందన యోజన, పిఎం పోషణ్, పిఎం జన్ ధన్ యోజన తదితరాలన్నీ క్షేత్ర స్థాయిలో అమలయ్యేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. వీటికి సంబంధించిన అన్ని శాఖల అధికారులు చెంచు పెంటల్లో నివసించే చెంచు గృహాల సమగ్ర సమాచార వివరాలను సేకరించిన వాటిని సమర్పించాలని సూచించారు.చెంచు ప్రజల సుస్థిర జీవనోపాదుల కల్పనకు సమగ్ర సమాచార వివరాలను సేకరించడం పూర్తయిందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి చీఫ్ మేనేజర్ భాగ్యరాజ్ మాట్లాడుతూ.... విద్య, వైద్యం అంగన్వాడి, విద్యుదీకరణ, మంచినీటి రహదారులు గృహ నిర్మాణం తదితర అంశాలపై ప్రణాళికలను రూపొందించి అందించాలని కోరారు.భారత ప్రభుత్వం గిరిజన ఆవాసాల ప్రజల అభ్యున్నతికై కృషి చేస్తుందని అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికారులు కృషి చేయాలన్నారు.ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని మీడియా సోషల్ మీడియా ద్వారా ప్రచారాలు నిర్వహించి గిరిజన ఆవాస ప్రజలను చైతన్య పరచాలని సూచించారు.ప్రధానమంత్రి జన్ జాతీయ ఆదివాసి న్యాయా అభియాన్ కరదీపికను జిల్లా కలెక్టర్ చీఫ్ మేనేజర్ భాగ్యరాజ్ చెంచు మహిళలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, జిల్లా పీసా కోఆర్డినేటర్ లలిత, జీసీసీ మేనేజర్ మన్ననూర్ ఐటీడిఏ మేనేజర్ జాఫర్ హుస్సేన్ డిపిఎం లక్ష్మయ్య, అరుణ దేవి, ఏపిడి చంద్రశేఖర్, డిపిఎంలు వెంకటేష్, సుధాకర్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి



నవ తెలంగాణ - మిడ్జిల్

ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరూ దరఖాస్తు చేసుకోవాలని ఎంపీపీ సుదర్శన్ అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని వాడియాల్ మున్నూరు గ్రామాలలో ఆయన పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. సందర్భంగా తహసీల్దార్ రాజు నాయక్ మాట్లాడుతూ, మున్ననూర్ వేముల వల్లపు రావు పల్లి వెలుగమ్ముల గ్రామాలలో ప్రజా పాలన నిర్వహించినట్లు అని తెలిపారు. ప్రజలు ఎవరు కూడా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వమే లబ్ధిదారులకు దరఖాస్తు పాములను ఇంటింటికి అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా గ్రామంలోనే ప్రతిరోజు ఆరో తేదీ వరకు దరఖాస్తులు గ్రామపంచాయతీ అధికారులు తీసుకుంటారని తెలిపారు. ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయి లక్ష్మి, ఎంపీ ఓ అనురాధ ఆయా గ్రామాల సర్పంచులు, జంగయ్య, నాగమ్మ సాయిలు, జంగయ్య, నాయకులు వెంకటేష్ గౌడ్, విజయ్ కుమార్ మల్లికార్జున్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు మధు కుమార్, లాలు విజయలక్ష్మి, మండల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

మార్మోగిన శరణు ఘోష

- కాంతిమల శిఖరం పై వైభవంగా మహా పడిపూజ
- మండల కేంద్రంలో ఆకట్టుకున్న రథం, పల్లకి శోభాయాత్ర

నవతెలంగాణ మహమ్మదాబాద్

శ్రీ మణికంఠ సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో కాంతి మల శిఖరంపై మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు. ఉదయం మండల కేంద్రంలోని శివాలయం నుండి స్వామివారి ఊరేగింపు,అయ్యప్ప స్వామి కలశములు, స్వామివారి పల్లకి సేవ, శోభాయాత్ర, అద్యంతం అయ్యప్ప మాలధారులు భక్తి పారవశ్యం లొ మునిగి పోయారు.

-స్వామివారికి విశేష పూజలు

అయ్యప్ప ఆలయంలో గణపతి పూజ ,స్వామివారికి అభిషేకం, ఏకశిలా పదునెట్టాంబడిపై దీపారాధన, శ్రీనివాసులు గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామివారి కనుక అభిషేకం వేలంపాట లొ రూ:1,75,000 భక్తులు కైవాసం చేసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాజు గురుస్వామి,గోపాల్,బాలరాజ్,గోవర్ధన్, సాయి తేజ రెడ్డి,నర్సింలు,హరి ప్రసాద్, గోపాల్,ఉమామహేశ్వర్ రెడ్డి, రఘు స్వాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్సీ మాజీ చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి,రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు గిరిధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే ఎమ్ నారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేందర్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పార్టీలకతీతంగా..
దరఖాస్తులను స్వీకరించాలి : ఎమ్మెల్యే



వనపర్తిరూరల్ : కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమంలో ఆ పార్టీ ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారెంటీల దరఖాస్తులతో పాటు అదనంగా రేషన్ కార్డులకు సంబంధించిన దరఖాస్తుల సైతం తీసుకోవాలని పార్టీలకతీతంగా దరఖాస్తుల స్వీకరణ జరగాలని దరఖాస్తుల స్వీకరణ కేంద్రం వద్ద అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహను కోరారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం పై రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యేలు ఎంపీ జిల్లా పరిషత్ చైర్మన్లు ఉమ్మడి జిల్లా ఉన్నత అధికారుల ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ పరిధిలో చాలావరకు రేషన్ కార్డుల సమస్య ఉందని ఆరు దరఖాస్తులతో పాటు మిగతా సమస్యలకు సంబంధించిన దరఖాస్తుల సైతం తీసుకుంటే బాగుంటుందని కోరారు. అందుకుగాను ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ స్పందించి గ్రామాల్లోని దరఖాస్తుల స్వీకరణ కేంద్రం వద్ద ఇతర సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సైతం తీసుకునేందుకు ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేసే విధంగా చూడాలని కౌంటర్ల వద్ద ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా తగిన మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

బాధిత కుటుంబ సభ్యులను..
పరామర్శించిన మంత్రి జూపల్లి



వీపనగండ్ల : మండల కేంద్రానికి చెందిన గోదాల శివనీల బీరయ్య దంపతుల కుమార్తె వర్ష హైదరాబాద్ మేడ్చల్ జిల్లాలో పిర్జాదిగూడ బ్రాంచ్ చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం బైపీసీ చదువుతోంది. గురువారం మధ్యాహ్నం భోజనం సమయంలో బాత్రూంకి వెళ్లిన వర్ష అకస్మికంగా కింద పడిపోయి ఉంది. ఈ విషయం గమనించిన తోటి విద్యార్థులు సంబంధిత వాచ్మెన్ కి తెలియజేయడంతో చికిత్స నిమిత్తం సమీపంలోని కమల ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు అప్పటికే విద్యార్థి మృతి చెందిందని నిర్ధారించారు . పోస్టుమార్టం నిమిత్తం సికింద్రాబాద్ సమీపంలోని గాంధీ ఆసుపత్రికి తరలించారు.ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని విద్యార్థి సంఘాలతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కాలేజీ యాజమాన్యం అమ్మాయి చిన్నితో ఉరి వేసుకుని చనిపోయిందని చెప్పినప్పటికీ..బాత్రూంలో ఉరేసుకోవడానికి ఎలాంటి అవకాశం లేదని విద్యార్థిని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. విద్యార్థిని మృతి పట్ల అనుమానం వ్యక్తం చేస్తూ.. కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు , కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.శుక్రవారం గాంధీ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహిస్తున్న ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేరుకొని ఆస్పత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి పోస్టుమార్టం నిర్వహించాలని, పోస్టుమార్టం నివేదిక ఆధారం చేసుకుని సంబంధిత కాలేజీ యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.

మాంటిస్సోరిలో ఘనంగా వింటర్ ఫెస్టివల్





అలంపూర్ : అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో వింటర్ ఫెస్టివల్ వేడుకలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు కర్టన్ రైజర్, రెండవ రోజు ఇంగ్లీష్ నైట్, మూడవరోజు ఫన్ గేమ్స్ మ్యాజిక్ షో, నాలుగవ రోజు నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ కేఎస్ వీ. రవిప్రకాష్ తెలిపారు. కర్టన్ రైజర్ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ పీ .నాగలక్ష్మీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని స్వాగతం పలుకుతూ నృత్యం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులు వినోదాత్మక, సాంస్కృతిక, ఆధునిక నృత్యాలు ప్రదర్శించారు. సీనియర్ విద్యార్థులు చేసిన పిరమిడ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు పీ. నాగలక్ష్మి , పాఠశాల డైరెక్టర్ కేఎస్ వి. రవిప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకుండా సాంస్కృతిక విలువలతో పాటు, ఆధునికతను కూడా స్వీకరించాలని సూచించారు. విద్యార్థిని, విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

న్యాయమూర్తిని కలిసిన అదనపు కలెక్టర్

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా న్యాయమూర్తి ఎం ఆర్ సునితను వనపర్తి జిల్లాకు నూతనంగా నియామకమైన అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ శుక్రవారం ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి అదనపు కలెక్టర్కు అభినందనలు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

వనపర్తి రూరల్ : వనపర్తి 21వ వార్డు నందిమల్లగడ్డకు చెందిన గోకం చిన్న బాలయ్య శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి మృతుని దహన సంస్కారాలకు ఐదువేల ఆర్థిక సహాయం అందజేశారు. వార్డు కౌన్సిలర్ బి వెంకటేశ్వర్లు నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ అప్పజెప్పగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ డీ. వెంకటేష్ , పట్టణ ఓబీసీ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

న్యూ ఈయర్ వేడుకల్లో..
నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు

- ఎస్సై సీ.హెచ్ కురుమయ్య



నర్వ: న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించుకునే సమయంలో నిర్వాహకులు పోలీసు వారి సూచనలను తప్పని సరిగా పాటించాలని ఎస్సై సీ.హెచ్ కురుమయ్య సూచించారు. నిబంధనలను వ్యతిరేకించి వ్యవహరించి పట్టుబడినట్లైతే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, తల్లిదండ్రులు చిన్న పిల్లలకు ద్విచక్ర వాహనాలు చేతికి ఇవ్వకూడదని పేర్కొన్నారు. ఎవరికి ఇబ్బందులు కలిగించకుండా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని సూచించారు.

రెండోరోజు కొనసాగిన 'ప్రజాపాలన'

పెబ్బేరు : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆరు గ్యారెంటీల అమలుకోసం నిర్వహిస్తున్న ప్రజాపాలన ద్వారా అభయ హస్తం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శుక్రవారం రెండోరోజు పెబ్బేరు పురపాలక కేంద్రంతో పాటు మండలంలోని తోమాలపల్లి, కంచిరావుపల్లి తండా, రాంపురం, రామన్నపేట గ్రామాల్లో అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశాల మేరకు ప్రజాపాలన కేంద్రాల వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని సహకారం అందిస్తున్నారన్నారు. ప్రజా పాలన ద్వారా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేయబోతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం పట్ల ప్రజల్లో మంచి అభిప్రాయం ఏర్పడుతుందని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మండల స్థాయి అధికారులతో పాటు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

ఆత్మకూరు : ఆత్మకూరు, అమర చింత పట్టణ , గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమం జోరుగా కొనసాగుతుంది. ఆత్మకూరు పట్టణంలో వివిధ వార్డుల్లో దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతున్నది. నాలుగో వార్డ్‌లో వార్డు కౌన్సిలర్ మహేశ్వరి పాల్గొన్నారు.మండలంలోని గుంటిపల్లి, జూరాల గ్రామాలలో ప్రజా పాలన కొనసాగింది. శనివారం కతేపల్లి, బాలకిస్ట పూర్ గ్రామాలలో ప్రజా పాలన కొనసాగనుంది. అమర చింతలోలి పట్టణంలోని వివిధ వార్డుల్లో ప్రజా పరిపాలన కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎస్ఐ జగన్మోహన్ పరిశీలించారు. అదేవిధంగా మండల పరిధిలోని ధర్మపురం, చింతరెడ్డి పల్లి గ్రామాలలో ప్రజా పాలన కొనసాగింది . శనివారం ఈర్లదిన్నె, కిష్టం పల్లి గ్రామాలలో ప్రజాపాలన కొనసాగనుంది.

వీపనగండ్ల : ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియో గించుకోవాలని మండల ప్రత్యేక అధికారి సుధాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మల వాపురం, గోవర్ధనగిరి గ్రామంలో శుక్రవారం రెండో రోజు ప్రజాపాలన కార్యక్రమాల ద్వారా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని , ఆరు గ్యారెంటీ పథకాల కోసం ప్రతి ఒక్కరూ ఆయా గ్రామాలలో అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు . ఎంపీడీవో కథలప్ప, తహసీల్దార్ వరలక్ష్మి , ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ సంక్షేమ పథకాలు

మరికల్ : ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరినట్లు అని సర్పంచ్ రేవతమ్మ అన్నారు. శుక్రవారం మరికల్ మండలంలోని తీలేరు, మాధవరం, పెద్ద చింతకుంట, గ్రామ పంచాయతీ ఆవరణంలో ఏవో శివకుమార్ గ్రామ సర్పంచ్ రేవతమ్మ ,ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో ఐదు గ్యారెంటీల పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని శనివారం వరకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఐదు గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించడానికి ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాలకు అమలు చేయడానికి అర్హులైన వారిచే మహాలక్ష్మి పథకం, రైతు భరోసా పథకం, గృహ జ్యోతి పథకం ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు అర్హులైన వారి చేత అధికారులు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం 06 జనవరి 2024 రోజు వరకు కొనసాగుతుందన్నారు. గ్రామాలలో లేనివారు ఇతర రాష్ట్రాల్లో ఉన్నవారు వారి వారి బంధువులు వారి పేర్లపై గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు, బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతి కోసం ఐదు గ్యారంటీల పథకాలను అమలు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. దరఖాస్తు ఫారాలను అధికారులు ఉచితంగా అందిస్తారని అన్నారు. దరఖాస్తులను నేరుగా అధికారులకు అందించి వారిచే తప్పకుండా రసీదు తీసుకోవాలన్నారు. కన్మనూర్, పెద్ద చింతకుంట, మాధవార్ ,గ్రామాలలో అభయ హస్త కార్యక్రమం నిర్వహించారు. ఈ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో పథకాలు అమలుకు ప్రజాపాలన కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సునీత, ఎంపీడీవో శ్రీనివాసరావు , పంచాయతీ సెక్రెటరీ సౌందర్య, ఉప సర్పంచ్ బజరప్ప, ఎంపీటీసీ సుజాత, మాజీ ఎంపిటిసి రవికుమార్, కే రాజు ప్రభాకర్ సలీం వార్డ్ మెంబర్ కురుమన్న గౌడ్ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు, శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.


ఆత్మకూరులో..


మరికల్‌లో..


వీపనగండ్లలో..

దరఖాస్తు ఫారాలకు కొరత లేదు

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తిరూరల్ : కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఆరు పథకాల కార్యక్రమం ప్రారంభమైనందున ప్రజాపాలన దరఖాస్తు ఫారాలకు వనపర్తి జిల్లాలో ఎలాంటి కొరత లేదని, ప్రజలు బయట జిరాక్స్ తీయించుకోవాల్సిన అవసరం లేదని జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు. ప్రజా పాలన రెండో రోజున అదరపు కలెక్టర్ గోపాల్పేట మండలం కర్ణమయ్యకుంట ,కొత్తకోట మున్సిపాలిటీలో 3 11 12 వార్డులలో పర్యటించి ప్రజాపాలన కార్యక్రమ నిర్వహణను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రజా పాలన దరఖాస్తులకు కొరత లేదని , 50 వేల దరఖాస్తు ఫారాలకు ఆర్డర్ ఇచ్చామని , ఎవరూ.. కూడా ఫారాలు లేవని ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. శుక్రవారం ఉదయం గంటసేపు కొన్ని సెంటర్లలో ఫారాలు లేవని తమ దృష్టికి వచ్చిందని , వెంటనే సంబంధిత కేంద్రాలకు సరిపడినన్ని దరఖాస్తులు పంపించడం జరిగిందని తెలిపారు.ప్రజలు ఎవరూ కూడా జిరాక్స్ తీయించుకోవాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. ఒక కుటుంబం నుంచి ఒక దరఖాస్తు మాత్రమే చేసుకోవాలని, అనవసరంగా ఎక్కువ దరఖాస్తు ఫారాలు తీసుకువెళ్లి పెట్టుకోవద్దని, సె లవు దినాల్లో తప్ప మిగతా పని రోజుల్లో జనవరి 6 వరకు అభయాసం దరఖాస్తులు తీసుకోవడం జరుగు తుందని అన్నారు. ప్రజాపాలన కార్యక్ర మంపై ప్రజలకు అవగాహన కల్పించడం అర్హులైన ప్రతి లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునే విధంగా చేయించాలని పంచాయతీ సెక్రెటరీలకు ఆదేశించారు.

'ప్రజాపాలన' తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

ఊట్కూర్ : ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన ఊట్కూర్ లో కేంద్రాలను శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ మయాంక్ మి ట్ట ల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారు దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, కేంద్రం ప్రత్యేక అధికారులు , పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



న్యాయవాదుల రక్షణ చట్టాన్ని..
అమలు చేయాలి

- న్యాయవాది జనుపల కిషోర్ రెడ్డి



పెబ్బేరు : న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని విద్యార్థి నాయకుడు న్యాయవాది జనుపాల కిషోర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. రోజు రోజుకు న్యాయవాదుల మీద దాడులు ఎక్కువయ్యాయని, వాటిని తీవ్రంగా ఖండించాలని పేర్కొన్నారు. నిన్న మహబూబ్‌నగర్‌లో అడ్వకేట్ లక్ష్మా రెడ్డి మీద జరిగిన దాడి చాలా బాధాకరం అని, దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కటినంగా శిక్షించాలని అన్నారు. సమాజంలో న్యాయవాదుల పాత్ర చాలా కీలకమైనదని, అలాంటి నాయ్యావాదుల మీద ఇలాంటి దాడులు చేయడం సరికాదన్నారు. న్యాయవాదులు అంతా ఐక్యంగా ఉండాలని , ఇలాంటి దాడులకు పాల్పడిన వారి తరుపున అడ్వకేట్లు ఎవరు వాదించవద్దని , వారికి శిక్ష పడేవిదంగా కృషి చేయాలని కోరారు. అడ్వకేట్లు అందరూ దాడిలో గాయపడిన కుటుంబానికి అండగా ఉండాలని ఆకాంక్షించారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల పరిరక్షణ చట్టం అమలు చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి న్యాయవాదుల పరిరక్షణ చట్టం అమలుకు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని కోరారు.

'ప్రజాపాలన' పై అవగాహన



నర్వ : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల అమలు లో భాగంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమం పై శుక్రవారం నర్వ మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో అధికారులు ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద్భంగా పంచాయతీ సెక్రటరీ బాలస్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కల్పించి ప్రజలకు పలు సూచనలు చేశారు. రాంపురంలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఆ సమయంలో ప్రజలు, అధికారులు అందజేసిన దరఖాస్తు ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎవరెవరికి ఏమేమి కావాలి అనేది పూర్తి వివరాలతో నింపి అధికారులకు అందించి రషీదు పొందాలన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకొని లబ్ధిని పొందాలన్నారు.ఈ కార్యక్ర మంలో కే.అనంతరెడ్డి, వలాయోల్ల వెంకటరెడ్డి,నాగన్న గారి రాజేశ్వర్ రెడ్డి, నాగన్న గారి లక్ష్మీకాంత్ రెడ్డి,డీలర్ రాములు,వడ్డే బొంబాయి వెంకటన్న,మదర్ సాబ్, హుస్సేన్, బురాన్ సాబ్, 7వ వార్డు మెంబర్ శంకరమ్మ వెంకటన్న, తెలుగు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వంద రోజుల్లోపు పథకాలు అమలు

- మాజీ పార్లమెంట్ సభ్యులు మంద జగన్నాథం



ఇటిక్యాల : వందరోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అమలుచేస్తుందని మాజీ పార్లమెంట్ సభ్యులు మంద జగన్నాథం అన్నారు. శుక్రవారం మండలంలోని కొండేరు గ్రామం మంద నివాసంలో మాజీ పార్లమెంట్ సభ్యులు మంద జగన్నాథం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక నిరంకుశ పాలన నుంచి విముక్తి చెందిందని అన్నారు. ప్రజాస్వామ్య ప్రజా పరిపాలన దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళుతుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కూడా కాలేదు , అప్పుడే బీఆర్ ఎస్ నాయకులు అసెంబ్లీలో ప్రభు త్వంపై అవాకులు, చివాకులు, విసురుతు న్నార న్నారు. మొదటగా చెప్పిన విధంగానే వంద రోజు ల్లోపు పథకాలు అమలు చేస్తామని అన్నారు. బీ ఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్న ఇంకా కుటుంబ పాలన పోలేదని, ఎందుకంటే అసెంబ్లీలో కేటీఆర్ , హరీష్ రావు విమర్శలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీలో 39 ఎమ్మెల్యేలు ఉన్న ఎవరూ కూడా మాట్లా డడానికి అవకాశం కల్పించని కేటీఆర్,హరీష్ రావు, కేసీఆర్ కుటుంబ పాలన తో ఒంటెద్దు పోకడ పోవడం వల్లనే బీఆర్ ఎస్ పార్టీ ప్రభు త్వం కుప్పకూలి పోయిందని విమర్శించారు. ఒకపక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం అప్పుల కుప్పలు ఇరుక్కు పోయిందని అంటుంటే మరొక పక్కన కేటీఆర్, హరీష్‌రావు తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చేశాం.. అందుకనే అప్పులు అయ్యాయని అంటు న్నారని అన్నారు. నడిగడ్డ ప్రాంతంలో గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్పా... బీఆర్ఎస్ పార్టీ వల్ల ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులు, డ్యాములు ఇప్పటివరకు చెక్కుచెదరలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం వేలకోట్లతో కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మించింది కానీ మేడిగడ్డ దగ్గర అప్పుడే పిల్లర్లు కుంగిపోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి సర్పంచ్ , ఉద్యోగుల రవి, ఎంపీటీసీ భర్త నీలి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు పోతురాజు సోమనాద్రి, వెంకటేష్, యోహాన్, పాలబీసన్న, మేస్త్రి బిసన్న, వేముల శ్యామ్, విజయభాస్కర్ రెడ్డి, ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

జనవరి 3న అంబేద్కర్ జీవితంపై..
నాటక ప్రదర్శన

వనపర్తి రూరల్ : డాక్టర్ బీ. ఆర్ అంబేద్కర్ పై సంఘ శరణం గచ్ఛామి అనే లైవ్ డ్రామా కార్యక్రమం అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ ద్వారా అంబేద్కర్ జీవితం,లక్ష్యం,ప్రత్యక్ష నాటకం వేయబడుతుందని జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ అధికారి ఏనుషిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వనపర్తి జిల్లా కలెక్టర్ సూచన మేరకు.. వనపర్తి లో జనవరి 3న సాయంత్రం 5 :30గంటలకు సురవరం సాహితీ కళాభవన్ పాత మార్కెట్ గంజిలో ప్రదర్శన జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ అధికారి కోరారు.

నవతెలంగాణ
నవ్యత తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శనివారం | డిసెంబర్ 30, 2023 | www.navatelangana.com

తొలిమెట్టు,ఉన్నతి కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయాలి

నవతెలంగాణ -తెలకపల్లి

మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో తొలిమెట్టు మరియు ఉన్నతి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని మండల విద్యాధికారి ఎస్ చంద్రుడు నాయక్ ప్రధానోపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం తెలకపల్లి, లింగాల మండలాల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తెలకపల్లి మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం నందు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలిమెట్టు ఉన్నతి కార్యక్రమాల అమలులో విద్యార్థులకు నిర్వహించిన బేస్ లైన్ పరీక్షల వివరాలను పాఠశాలల వారీగా అంతర్జాలంలో నమోదు చేయాలని సూచించారు. అలాగే ఉపాధ్యాయులందరూ విద్యార్థుల్లో కనీస సామర్ధ్యాలను పెంపొందించే విధంగా బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారులు శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాలస్వామి మరియు అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ,మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డిఎం

నవతెలంగాణ- కందనూలు

మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూల్ డిపో మేనేజర్ టి దేవరాజు శుక్రవారం తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా గ్రామాల ప్రయాణికులు మరియు వివిధ గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మీయొక్క విలువైన సూచనలు సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఫోన్ నెంబర్ 9959 226288 ఈ యొక్క ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని కొరారు.

మహిళ ఆత్మహత్య కేసులో వ్యక్తికి ఐదు సంవత్సరాలు జైలు శిక్ష

- అడిషనల్ ఎస్పీ రామేశ్వర్



నవ తెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా బల్మూరు మండలం మంగళకుంటపల్లి గ్రామానికి చెందిన మన్నే మహేష్ (33) అనే వ్యక్తి ఉప్పునుంతలకు చెందిన అనుపటి అనూష (21) అనే యువతిని మాయ మాటలు చెప్పి మోసగించి రెండవ వివాహం వివాహం చేసుకొని ఇంటికి తోలుకొని పోకపోవడంతో పాటు పెద్దల సమక్షంలో తోలుకొని పోవడానికి నిరాకరించడంతో అనూష మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నది. ఈ ఘటనకు బాధ్యుడైన మన్నే మహేష్ కు ఐదు సంవత్సరాల జైలు శిక్ష 20వేల రూపాయల జరిమానా విధిస్తూ శుక్రవారం నాగర్ కర్నూల్ జడ్జి శ్రీమతి సబిత తీర్పు ఇచ్చినట్లు నాగర్ కర్నూల్ అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ ఒక ప్రకటనలోతెలిపారు.

సమస్యల సుడిగుండంలో విద్యారంగం

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారా సింగ్



నవ తెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో విజేత జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్ మాట్లాడుతూ భారతదేశంలో విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ ఏర్పడి 54 సంవత్సరాలు అయిందని సంఘం ఏర్పడినప్పుడు నుంచి నిరంతరం విద్యారంగా సమస్యల పైన సమరసిర పోరాటాలు నిర్వహించిందని ఎస్ఎఫ్ఐ 1970 కేరళ రాష్ట్ర రాజధాని త్రివేంద్ర నగరంలో ఏర్పడి స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజమైన లక్ష్యాలతో భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ అనేకమంది స్వతంత్ర సమం యోధుల వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని నిరంతరం విద్యారంగ సమస్యల పైన పోరాటం చేస్తుందని అధ్యయనం పోరాటం నినాదాలు ఎంచుకొని నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యలపై రాజిలేని పోరాటాలు చేసిందన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యనంతా కూడా ప్రైవేటీకరణ కార్పొరేట్యకరణ కాషాయకరణ చేస్తుందని పేదలకు విద్య అందరి ద్రాక్ష లాగా తయారుచేసిందని ఆయన అన్నారు. విద్యా ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం ఎస్ఎఫ్ఐ చేసే సమస్యల పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన ఈ సందర్భంగా విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కార్తీక్ నాయకులు ఉదయ్ కిరణ్ ,రాజు, శివ, నాగరాజు ,వినయ్ ,తదితరులు పాల్గొన్నారు.

జీవశాస్త్ర ఉపాధ్యాయుడిని అభినందనలు



నవతెలంగాణ- కందనూలు

ఇండియన్ ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ 2023 కు ఎంపికైన జెడ్పిహెచ్ఎస్ వెన్న చర్ల పాఠశాలలో పనిచేసే జీవశాస్త్ర ఉపాధ్యాయుడిని అభినందించిన జిల్లా విద్యాశాఖ అధికారి.జనవరి 17 నుండి 20 వరకు ఫరీదాబాద్ లోని (హర్యానా) క్యాంపస్ లో జరుగుతుంది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత ప్రధాని నరేంద్ర మోడీ విచ్చేస్తున్నారు .ఈ ఇండియన్ ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్లో వివిధ రకాలైన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఒక భాగం విజ్ఞానిక సైన్స్ లిటరేచర్ ఫెస్టివల్ .దీనిని మరియు విజ్ఞాన భారతి వారు సంయుక్తంగా నిర్వహిస్తారు.వీరు నిర్వహించే ఈ కార్యక్రమంలో నవభారత కల్పనలో సైన్స్ మరియు టెక్నాలజీ పాత్ర అనే అంశంపై దేశవ్యాప్తంగా పద్య పోటీలు ఆన్లైన్ లో నిర్వహించగా మన నాగర్ కర్నూల్ జిల్లా జడ్పిహెచ్ఎస్ వెన్న చర్ల పాఠశాలలో జీవ శాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న టి రాజశేఖర్ రావు ఈ పద్య పోటీలలో ఎంపిక కావడం జరిగింది. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి కేవలం ఇద్దరు మాత్రమే ఎంపికయ్యారు. దానిలో ఒకరు మన జిల్లా వాసి కావడం విశేషం.ఎంపికైన ఉపాధ్యాయుడు ఇండియన్ ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ 2023 లో జరిగే కవి సమ్మేళనంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి సెక్టోరల్ అధికారి షర్ఫుద్దిన్ స్ట్రాంగ్ టీచర్ వెంకటేశ్వర్ల శెట్టి పాల్గొన్నారు.

గౌడ సంఘం గ్రామ కమిటీల ఎన్నిక..

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల కేంద్రంతో పాటు ఊరుకొండ పేట గ్రామంలో గౌడ సంఘం గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌడ సంఘం నాయకులు తెలిపారు. శుక్రవారం ఊరుకొండ మరియు ఉరుకొండ పేట గ్రామాలలో గౌడ సంఘం నాయకులు గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. ఊరుకొండ పేట గౌడ సంఘం గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా తిరుమని రవీందర్ గౌడ్, అధ్యక్షుడిగా కౌకుంట్ల రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా నాగరాజ్ గౌడ్, ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బాలరాజ్ గౌడ్, కోశాధికారిగా విజయ్ కుమార్ గౌడ్, సహాయ కార్యదర్శులుగా శంకర్ గౌడ్, బాలరాజ్ గౌడ్, రాము గౌడ్, సోషల్ మీడియా రామాంజనేయులు గౌడ్ లతో పాటు మరి కొంతమందిని గ్రామ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఊరుకొండ గౌడ సంఘం గ్రామ అధ్యక్షుడిగా లక్ష్మణ్ గౌడ్, ఉపాధ్యక్షునిగా పాండు గౌడ్, గౌరవ అధ్యక్షులుగా చంద్రయ్య గౌడ్, ప్రదనకార్యదర్శిగా లాల్కోట శ్రీనివాస్ గౌడ్, ముఖ్య సలహాదారులుగా భగవాన్ గౌడ్ శేఖర్ గౌడ్,కోశాధికారిగా పాండుగౌడ్ రాజు గౌడ్, కార్యదర్శులు పాండుగౌడ్, శేఖర్ గౌడ్, వెంకట్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, సోషల్ మీడియా ఇన్చార్జిలుగా మహేష్ గౌడ్, దినేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమములో గౌడ సంఘం నాయకులు అరవింద్ గౌడ్, శ్రీశైలం గౌడ్, సంగప్ప గౌడ్, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

జూలూరి రమేష్ బాబుకు విద్య సంకల్ప అవార్డు

నవతెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు జూలూరి రమేష్ బాబుకు విద్య సంకల్ప అవార్డు లభించింది. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నిర్వాహకులు ఈ అవార్డును ప్రకటించారు. ఈ మేరకు వాసవి క్లబ్ గవర్నర్ మేడిశెట్టి రామకృష్ణ చేతుల మీదుగా శుక్రవారం అవార్డును అందుకున్నారు. వాసవి క్లబ్ ద్వారా జిల్లాలో విద్యాభివృద్ధి కోసం జూలూరు రమేష్ బాబు చేసిన కృషికి గాను అవార్డు లభించింది. అవార్డు రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కలిమిచర్ల రమేష్, ప్రవీణ్, ఇరివెంటి రమేష్, మనోహర్,



శంకర్, శ్రీనివాసులు, కల్వ ఆంజనేయులు, అశోక్, చిగుళ్లపల్లి శ్రీధర్, కొండూరు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద విధానాలపై పోరాటం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ



నవతెలంగాణ- కందనూలు

బిజెపి అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై భవిష్యత్ పోరాటాలు నిర్వహిస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు.శుక్రవారం సీపీఐ(ఎం) జిల్లా విస్తృతస్థాయి సమావేశం జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 సంవత్సరాలుగా కార్పోరేట్ శక్తులకు రాయితీలు ఇస్తూ పేద ప్రజలను పీడిస్తున్నాడని అన్నారు. అనేక కుంభకోణాలు ఆశ్రిత పెట్టుబడులను మోదీ ప్రభుత్వం కల్పించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు, కార్మిక పోరాటాలను అంచివేసిందని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడే శక్తులను అక్రమ కేసులతో నిర్బంధించిందన్నారు. మత కల్లోలాలను సృష్టించే ప్రయత్నం తెగల మధ్య తగాదాలు పెంచే ప్రయత్నం బీజేపీ ప్రభుత్వం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2024 లో ఇండియా కూటమితో కలిసి బిజెపిని ఓడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు, కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్, బి ఆంజనేయులు , ఆంజనేయులు, జిల్లా నాయకులు మల్లయ్య,బాల్‌రెడ్డి, మల్లేష్, శ్రీనివాసులు, శంకర్ ,ఈశ్వర్, దశరథం, శివ వర్మ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనతో ప్రజలకు మేలు

- ప్రభుత్వ పథకాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలి.
- ప్రజలను ఆందోళనలకు గురి చేసే ప్రకటనలు నమ్మవద్దు.
- ఎమ్మెల్యేలు, అధికారులు, నాయకులు



అచ్చంపేటలో..

నవతెలంగాణ - కొల్లాపూర్ రూరల్

పెంట్లవెల్లి మండలం కొండూరు గ్రామం లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి 6 గ్యారెంటీల దరఖాస్తులను స్వీకరించిన గ్రామ సర్పంచ్ నల్లబోతుల గోపాల్.ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, స్పెషల్ ఆఫీసర్, ఎమ్మార్వో మాట్లాడుతూ ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజల పాలనకు తొలి అడుగు పడిందని వారన్నారు. మంత్రి జూపల్లి ఆదేశానుసారం గ్రామంలో నేటి నుండి జనవరి 06వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అదేవిధంగా అర్హులైన వారికి మాత్రమే లబ్ది చేకూర్చాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రెడ్డి రావి ,మాజీ వైస్ సత్యనారాయణ రావు, తాలూకా కాంగ్రెస్ పార్టీ యూత్ వింగు ధర్మ తేజతేజ , సింగిల్ విండో నెంబర్ బందెల వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు,పల్సర్ రవి గౌడ్, తొక కురుమయ్య, నరసింహ ,ఎండి ఖలీల్ పాషా, చంద్రయ్య, తెలుగు రాము, ఈదుల రామకృష్ణ ,రెడ్డి రాఘవేంద్ర, యూత్ నాయకులు పాల్గొన్నారు.

తాడూర్ : ప్రజా పాలనలో అందరూ అభివృద్ధి చెందాలని ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి అన్నారు తాడూరు మండల కేంద్రంలోని యాదిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలనలో భాగంగా పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రజలు 6 గ్యారంటీలకు దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని అన్నారు గత ప్రభుత్వాలు వాగ్దానాలు చేసిందే తప్ప బడుగు బలహీనవర్గాలను ఎవరిని పట్టించుకోలేదని అన్నారు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండి అట్టడుగు వర్గాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి రోహిణి ఎంపీడీవో గంగమోహన్ కాంగ్రెస్ నాయకులు చిన్నారెడ్డి కొమ్ము పరశురాములు కురుమూర్తి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పునుంతలు : కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభయ హస్తం ఆరు గ్యారెంటీల హామీలను దరఖాస్తుల ద్వారా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో శుక్రవారం కంసానిపల్లీ గ్రామంలో గ్రామ సర్పంచి లక్ష్మీనారాయణ అధ్యక్షత వహిస్తూ ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రజా పాలన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ రెండు లక్షల నుంచి 10 లక్షల వరకు పెంచామని అర్హులైన మహాలక్ష్మి 2500 రూపాయలు, 500 కే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి, అర్హులైన వారికి ప్రజల ప్రభుత్వం అండగా ఉండి అందజేస్తామని తెలిపారు. మేము పాలకులం కాదు సేవకులమని అన్నారు. ప్రజలకు న్యాయం చేయడమే మా లక్ష్యం అని మా పెద్దలు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు అన్నారు. త్వరలో భూమాత వస్తుంది భూ సమస్యలున్న దరఖాస్తుల అధికంగా వస్తున్నాయని భూమాత వచ్చిన వెంటనే న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమం ఉదయం 8 గంటలకే ప్రారంభించాలని మాకోసం గంటల తరబడి వేచి ఉంచి ఉండకుండా ప్రజా పరిపాలన కార్యక్రమాన్ని సమయపాలన పాటించాలని అధికారులకు ఆదేశించారు. పార్టీల అతీతంగా ప్రజలందరికీ న్యాయం చేకూరేలా పని చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గతంలో వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి మంచి పనులు చేశారని కొని ఆడారు. అంతకంటే మెరుగైన పాలన కొనసాగిస్తూ సేవకులుగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో తబితారాణి, స్పెషల్ అధికారి శ్రీధర్, ఎంపీడీవో లక్ష్మణరావు, ఎంపీ ఓ నారాయణ, జడ్పిటిసిలు, ఎంపీపీ, పంచాయతి సెక్రటరిలు, వైద్యాధికారులు, అంగన్వాడి, విద్యుత్ ఏఈ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కల్వకుర్తి : ప్రజా పాలన కార్యక్రమం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కౌన్సిలర్ ఎజాస్ అన్నారు. మునిసిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో శుక్రవారం ఆరు గ్యారెంటీ పథకాలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలకు న్యాయం చేయడానికి ప్రజా పాలన కార్యక్రమం ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అర్హులైన లబ్ధిదారులందరూ ఈ పథకాలకు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డు తో పాటు ఆధార్ కార్డు తదితర ధ్రువీకరణ పత్రాలతో ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ అధికారులతో పాటు పలువురు పాల్గొన్నారు.

అచ్చంపేట : నిరుపేదల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీనా పథకాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అచ్చంపేట మండలం పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ గౌడ్ అన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ రెండు రోజుల్లో భాగంగా మండల పరిధిలోని సిద్ధాపూర్ గ్రామంలో దరఖాస్తులు స్వీకరించారు ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. దరఖాస్తులు ఏ విధంగా ఫిలప్ చేయాలి,, పేదల అనుమానాలకు నివృత్తి చేశారు. ఐదు పథకాలకు ఒకే దరఖాస్తులు రూపొందించడం జరిగిందని దీనిని గ్రామీణ ప్రాంత పేద ప్రజలు అవగాహన చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవిత, పంచాయతీ కార్యదర్శి బీముడు, మాజీ సింగల్ విండో చైర్మన్ మనోహర్ , మాజీ ఎంపీటీసీ హుస్సేను, రాఘవులు తదితరులు ఉన్నారు.



కల్వకుర్తిలో..

వంగూరు : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన అభయాసం దరఖాస్తు ప్రతి ఒక్కరు చేసుకోవాలని జడ్పిటిసి కేవీఎన్ రెడ్డి అన్నారు.శుక్రవారం వంగూరు మండలంలోని పలు గ్రామాలలో సందర్శించిన మండల జడ్పీటీసీ కెవిఎన్ రెడ్డితెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా వంగూరు మండలం వెలుమలపల్లి, దిండిచింతపల్లి, సర్వారెడ్డిపల్లి తండా ఉప్పలపహాడ్ గ్రామాలలో పర్యటించిన. కెఎల్ఐ జల సాధన సమితి అధ్యక్షులు వంగూరు మండల జడ్పీటీసీ కెవిఎన్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండిత్ రావ్ , తెలంగాణ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సభావత్ లక్‌పతి నాయక్ ,ఎంపీటీసీ జీవన్ నాయక్ ,సర్పంచ్ సూర్యనాయక్,నాయకులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న 6 గ్యారం టీలకు సంబంధించిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రెండవ రోజు మండలంలో వివిధ గ్రామాలలో భారీ స్పందన లభించింది గ్రామాలలో ఏర్పాటుచేసిన గ్రామపంచాయతీలో వద్ద అధికారులకు పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయి. రెండవ రోజు మహాలక్ష్మి దరఖాస్తులు 712, రైతు భరోసా దరఖాస్తులు 618, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు 629, గృహ జ్యోతి దరఖాస్తులు 583, చేయూత దరఖాస్తులు 181 రాగా ఇతర దరఖాస్తులు 321 వచ్చాయని ఎంపీడీవో కరుణశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా గోరిట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మొసలి దామోదర్ రెడ్డి అక్కడికొచ్చిన గ్రామస్తులకు ఆరు గ్యారెంటీలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు సంబంధించిన స్పెషల్ ఆఫీసర్లు సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

వంగూరు : బంగారు తెలంగాణ అంటూ ప్రజలను 10 సంవత్సరాల పాటు మోసం చేసిన సంగతి ప్రజలు గమనించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడారి వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం వంగూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు వారాలు కాకముందే హామీలు నెరవేర్చలేదు అనడానికి ఎన్ని సంవత్సరాలు సమయం గడువు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతి లెక్కలను బయటపెడుతుంటే తట్టుకోలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి నా కాంగ్రెస్ ప్రభుత్వం దరఖాస్తు ఫారాలను మొదలు పెట్టిన ప్రక్రియ కళ్ళముందే కనిపిస్తుంది కదా అని సూచించారు. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అచ్చంపేట నియోజకవర్గం లో ఉండి ఎంపీ టికెట్ కోసం ఆడుతున్న పన్నాగం అని అందరూ గమనించాలని అన్నారు. ఒకవేళ టికెట్ వచ్చిన డిపాజిట్ కూడా దక్కదని అన్నారు.



కొల్లాపూర్ రూరల్‌లో..

పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే : సీపీఐ



నవతెలంగాణ- తెలకపల్లి

పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టు పార్టీలే అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 99 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ కార్యదర్శి భగవంతు అరుణ పతాకాన్ని గురవేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడు ముఖ్య వక్తగా పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26వ తారీఖున కాన్పూర్ నగరంలో పురుడు పోసుకున్నటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ ఆనాటి బ్రిటిష్ పాలకులకు ఎదురు నిలబడి స్వాతంత్ర పోరాటంలో పాలుపంచుకున్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ నాటినుండి నేటి వరకు పేద ప్రజల పక్షాన బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై కార్పోరేట్ వ్యవస్థకు బూర్జువ పార్టీల ఆలోచన విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతూ దేశ ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ఆనాడు తెల్లదొరలకు స్వాతంత్రం వచ్చిన తర్వాత నల్ల ధరలకు వ్యతిరేకంగా పోరాడుతూ దేశ అభివృద్ధిలో పాలుపంచుకొని రాజకీయ పార్టీ అంటే సీట్లు ఓట్లు కాకుండా చట్టసభలలో ప్రాతినిత్యం లేకున్నా పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం నేటి వరకు కూడా నిరంతరాయంగా ప్రజల కొరకు పనిచేస్తున్న పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆనాడు నిజంగా నవాబుకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటాన్ని ముందుండి నడిపిన చరిత్ర సిపిఐ పార్టీ దేశం కోసం తెలంగాణ రాష్ట్ర విముక్తి కోసం ఎంతోమంది వీరుల యొక్క ప్రాణాలను అర్పించిన ఘన చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీ 98 సంవత్సరాలు పూర్తి చేసుకుని 99 వ సంవత్సరంలోకి అడిగిడుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బుగ్గ స్వామి ఉపాధ్యక్షులు నిరంజన్ జానకి రాములు ఏ కురుమయ్య చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..



నవ తెలంగాణ - వెల్దండ

ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఫైర్ స్టేషన్ ఆఫీసర్ దేవేందర్ రెడ్డి అన్నారు . శుక్రవారం వెల్దండ మండల పరిధిలోని కొట్ర ఎక్స్ రోడ్ వద్ద గల శాస్త్ర ఇంటర్నేషనల్ స్కూల్లో ఫైర్ సేఫ్టీ అధికారులు విద్యార్థులకు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫైట్ సేఫ్టీ అధికారి దేవేందర్ మాట్లడుతూ.. ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రతి ఒక్కరు ఎల్లవేళల అప్రమతగా ఉండాలని సూచించారు. బయటి ప్రాంతంలో ఎవరైనా గుండెపుట్టుకు గురైన తక్షణమే స్పందించి సిపిఆర్ చేసి శ్వాస ను అందించాలన్నారు. అలగే ప్రధానంగా వంట గదులలో జరిగే ఎల్ పి జి గ్యాస్ సిలిండర్ లికేగికి గురై మంటలు పుడితే ఇండ్లలోని మొబైల్ ఫోన్స్ ఎత్తడం కానీ, స్విచ్ ఆఫ్ చేయడం కానీ చేయకుండా తమ మొబైల్ ఫోన్స్ ను యదా స్థానంలో ఉంచాలన్నారు. అలాగే విద్యుత్ స్విచ్ బోర్డ్ లవద్ద ఇలాంటి ఆఫ్ చేయడం కానీ ఆన్ చేయడం కానీ చేయరాదు అన్నారు. మెంటల్ ఆర్పేందుకు తడి గుడ్డను వాడాలని సూచించారు. ప్రమాదంలో జరిగినప్పుడు ఏ విధంగా ప్రవర్తించాలో విన్యాసాల ద్వారా విద్యార్థులకు చూపించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ , వైస్ ప్రిన్సిపల్ రవితేజ , ఫైర్ ఫైర్ ఆఫీసర్ ఎల్ ఎఫ్ ఎల్ శ్రీనివాస్ ,సిబ్బంది మైను , విక్రమ్ , ఖాజా మైనుద్దిన్, పాఠశాల సిబ్బంది జకీర్ పాష , పిఈటి మల్లేష్ నాయక్ , విజయ లక్ష్మి , సౌజన్య, నరేష్ , రుభిన , జయా ఖలేశ , తదితులున్నారు.

"సాక" గ్రంథావిష్కరణ



నవ తెలంగాణ- కందనూలు

తెలంగాణ విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ సైన్స్ కళాశాలలో గల సెమినార్ హాల్ లో శుక్రవారం ఉదయం జంబూ సాహితీ వేదిక మరియు తెలుగు అధ్యయనశాఖ సంయుక్త ఆధ్వర్యంలో దళిత కథా వార్షిక 2022 "సాక" గ్రంథావిష్కరణ జరిగింది. ఆవిష్కర్త మరియు ముఖ్య అతిథిగా తెలుగు అధ్యయనశాఖ ఆచార్యులు ప్రొ. పి. కనకయ్య విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ప్రముఖ కథా రచయిత గుడిపల్లి నిరంజన్‌బీ విశిష్ట అతిథులుగా ప్రముఖ సాహిత్య విమర్శకులు, పరిశోధకులు డా. సంగిశెట్టి శ్రీనివాస్, డా. కోయి కోటేశ్వర రావుబీ అతిథులుగా డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ బి ఒ ఎస్ చైర్ పర్సన్ ఆచార్య వి. త్రివేణి, విభాగాధిపతి ఆచార్య కె. లావణ్య, సాక సంపాదకులు డా. సిద్దెంకి యాదగిరి హాజరైనారు. ఈ సందర్భంగా ఆచార్య పి. కనకయ్య మాట్లాడుతూ... ఎవరి అస్తిత్వ చైతన్యాన్ని వారు మాత్రమే రికార్డ్ చేసుకొంటే నిష్పక్ష పాతంగా, స్వచ్ఛంగా ఉంటుందని అన్నారు. నేడు వివిధ అణగారిన వర్గాలు వాళ్ల వాళ్ల సాహిత్యాన్ని ప్రచురిస్తున్నారని అన్నారు. అందులో దళిత కథా వార్షిక "సాక" నిలుస్తుందని అన్నారు. తాము మొట్టమొదటి దళిత కవితా సంకలనం "గుండె డప్పు" ను గూర్చి, నాటి మాదిగ దండోరా ఉద్యమం గూర్చి, నాటి రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక పరిస్థితులను గూర్చి వివరించారు. నేడు పీజీ సెలబస్‌లో ఉన్న పాఠ్యాంశాల మీద ప్రముఖ రచయితలతో ఆన్ లైన్ వర్చువల్‌లో ప్రసంగాలను ఇప్పిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. మన సామాజికాంశాల నుంచే కథలు పుడుతాయని అన్నారు. విద్యార్థులు ఆ దిశగా కృషి చేయాలన్నారు. "సాక" కథా వార్షికలో గల దళిత మూల సిద్ధాంతాలను, జీవన నేపథ్యాన్ని వివరించారు. ఆత్మ న్యూనతా భావాన్ని వదిలించుకోవాలని అన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ లక్ష్యాలను, ఆశయాలను గూర్చి, ప్రజాస్వామిక విలువలను గూర్చి ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఇతర విభాగాల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా పాలనకు ప్రజల నుంచి మంచి స్పందన

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

నూతన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకాష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తులకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సాతాపూర్ ,చంద్రకల్ ,వెన్న చర్ల గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభలను నిర్వహించారు. సభలకు ముఖ్య అతిథులుగా ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవులు పాల్గొ నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో వెనకంజ వేయదని, ప్రత్యేక తెలంగాణ ఇస్తానని చెప్పి ఇచ్చిందని వారు గుర్తు చేశారు. కూడా ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతుందని వారు అన్నారు . ఇట్టి సదవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాలలోని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు పద్మ, బాల్ నరసింహ , రాధబాలస్వామి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్ రావు ,గోపాల్ రావు , ఏదిరపల్లి కాశన్న ,శివ రావు ,రాకేష్, ఎంపీడీఓ కృష్ణయ్య, ఎంపీటీసీలు పాలనా అధికారులు, సెక్రటరీలు,మండల తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు గురుకులం విద్యార్థుల ఎంపిక



ధన్వాడ : ఈ నెల 30, 31 నుంచి జనవరి 1 వరకు నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని సెంట్ జోసెఫ్ హైస్కూల్‌లో జరిగే 6 వ రాష్ట్రస్థాయి నెట్ బాల్ జూనియర్ బాలబాలికలు, 2వ రాష్ట్రస్థాయి నెట్ బాల్ ఫాస్ట్ 5 జూనియర్స్ బాలబాలికల పోటీలలో పాల్గొనేందుకు స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులం నెట్ బాల్ అకాడమీ నుంచి 24 మంది క్రీడాకారులు ఎంపికయ్యారు. వీరు జోగులాంబ జోన్ లోని వివిధ జిల్లాల నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నారని ప్రిన్సిపాల్, నెట్‌బాల్ మినీ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ రాజారాం తెలిపారు. విద్యార్థుల ఎంపిక పట్ల గురుకులం వైస్ ప్రిన్సిపాల్ సురేష్ రావు , నాగమణి , పీడీ నెట్ బాల్ కోచ్ డాక్టర్ రామ్మోహన్ గౌడ్, పీఈటీ సుగుణాకర్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

'ప్రజాపాలన' సిబ్బందికి నీటి సౌకర్యం

- అడిషనల్ కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన అంగన్వాడీలు

నారాయణపేటటౌన్ : అభయహస్తం ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించడానికి వచ్చిన అంగన్ వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆర్పీలు, సంబంధిత అధికారులకు నీరు, అల్పాహారం ఏర్పాటు చేశారు. గురువారం ప్రారంభించిన అభయ హస్తం ప్రజా పాలన కార్యక్రమానికి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించడానికి వచ్చిన అంగన్ వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆర్పీలు, సంబంధిత అధికారులకు మొదటి రోజు సరైన ఏర్పాట్లు నీళ్లు, అల్పాహారం లేక ఇబ్బందులకు గురయ్యారని నవతెలంగాణ దినపత్రికలో వచ్చిన వార్తకు అడిషనల్ కలెక్టర్ మయాంక్ మిట్టల్ స్పందిస్తూ.. రెండవ రోజు శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమానికి దరఖాస్తులు తీసుకోవడానికి వచ్చిన వారికి నీళ్లు, అల్పాహారం వసతులను కల్పించారు. దీంతో అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, ఆర్పీలు అడిషనల్ కలెక్టర్ మయాంక్ మిట్టల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.తంతంతంతంతంతంత



అర్హులందరికీ 'అభయహస్తం' : కలెక్టర్

జోగులాంబ గద్వాల : ప్రజాపాలనలో ప్రభుత్వం అందిస్తున్న అభయహస్తం ఆరు గ్యారంటీలు అర్హులైన పతి సామాన్యుడికి చేరేలా విస్తృతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. శుక్రవారం జిల్లాలోని గద్వాల్ మున్సిపాలిటీ పరిధిలో దౌదర్ పల్లిలోని 7, 8, 9వ వార్డులు, బీసీ కాలనీలో బీసీ హాస్టల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలనలో దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2వ రోజు ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాలకు ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుందని తెలిపారు. దరఖాస్తు ఫారాల కోసం ప్రజలు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. అధికారుల దగ్గర దరఖాస్తు ఫారాలు ఉచితంగా అందుబాటులోఉన్నాయని,దరఖాస్తు ఫారంతో పాటు లబ్ధిదారులు తమ కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డులు, జిరాక్స్ కాపీలు జతచేసి మహాలక్ష్మీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, చేయూత, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రేషన్ కార్డు లేని వారు తెల్లకాగితంపై తమ కుటుంబ సభ్యుల ఆధార్ వివరాలు రాసి దరఖాస్తు సమర్పించాలని అన్నారు. దరఖాస్తులను సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించి లబ్ధిదారులకు రశీదు అందజేయాలని అన్నారు. అనంతరం చెనిగోనిపల్లి గ్రామంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. గ్రామ పంచాయితీ, మున్సిపల్ వార్డు అధికారుల వద్ద తగినన్ని దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నరసింహా , తహసీల్దార్ నరేందర్, ప్రత్యేక నోడల్ అధికారి వెంకటేశ్వర్లు ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులను కొనుగోలు చేయొద్దు

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష



నారాయణపేటటౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ లలో ఐదు పథకాల అమలు కోసం ప్రజా పాలన కార్యక్రమానికి సంబం ధించిన దరఖాస్తు ఫారాలను బయట వ్యక్తుల వద్ద, జిరాక్స్ సెంటర్లలో డబ్బులు పెట్టి కొనుగోలు చేయవద్దని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచా యతీల కార్యదర్శులు, మున్సిపాలిటీలలో వార్డు అధికారుల వద్ద ఉచితంగా దరఖాస్తు ఫారాలను తీసుకోవాలని తెలిపారు.జిల్లాలోని జనాభా, కుటుంబాల సంఖ్యకు సరిపడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉన్నా యని, జిరాక్స్ సెంటర్లు, బుక్‌స్టోర్‌లలో డబ్బులు పెట్టి కొనొద్దని అన్నారు.

దరఖాస్తుల కొరత లేకుండా చూడాలి

- అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్



నారాయణపేటటౌన్ : ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా 5 గ్యారెంటీల పథకాల అమలు కోసం ప్రజలకు దరఖాస్తు ఫారాలను ఎక్కువ మొత్తంలో అందుబాటులో ఉంచుకోవాలని నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని 6వ వార్డు బీసీ కాలనీ కమ్యూనిటీ హాల్లో కొనసాగుతున్న సభను పరిశీలించారు. కుటుంబాల సంఖ్యకు అనుగుణంగా దరఖాస్తు ఫారాలను పంపిణీ చేయాలని మున్సిపల్ కమిషనర్ సునీతకు సూచించారు. రోజువారీగా ప్రజల నుంచి ఎన్ని దరఖాస్తులు వస్తున్నాయని అక్కడి వార్డు అధికారి, అంగన్వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. హెల్ప్‌డెస్క్‌లో ఉండే సిబ్బంది చదువు రాని వాళ్ళ దరఖాస్తు ఫారాలను నింపి ఇవ్వాలని సూచించారు. అంతకుముందు అదనపు కలెక్టర్ నారాయణపేట మండలంలోనిజాజాపూర్, కోటకొండ గ్రామంలో కొనసాగుతున్న గ్రామసభలను పరిశీలించి అక్కడి అధికారులు సిబ్బందికి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణపై సలహాలు, సూచనలు చేశారు.

ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల సేవలు అమోఘం

- దేవాలయ చైర్మన్ ప్రహల్లాద రావు , కార్యనిర్వాహణ అధికారి సత్యచంద్రారెడ్డి



మల్దకల్ : మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు మల్దకల్ జాతర, స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామీ బ్రహ్మోత్సవాలలో భాగంగా భక్తులకు ఇబ్బంది కలగకుండా చేసిన సేవలు అమోఘం ,అభినందనీయమని దేవాలయ చైర్మన్ ప్రహల్లాద రావు కార్యనిర్వాహణ అధికారి సత్య చంద్రారెడ్డి అన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు బ్రహ్మోత్సవాలలో భాగంగా భక్తులకు క్యూలైన్లలో దర్శనానికి పంపించడం, గర్భగుడిలో ఇబ్బందులు రానీయకుండా చేయడం, జాతరలో తప్పిపోయిన పిల్లలను పోలీసు వారి ద్వారా తల్లిదండ్రుల దగ్గరికి చేర్చడం, వృద్ధులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక దర్శనం, తాగునీరు సరాపర, అన్నం వడ్డించడం, వీఐపీలు వచ్చినప్పుడు సాధారణ భక్తుల కు ఇబ్బంది కలగకుండా చూడడం, కోనేటి, చెరువు దగ్గర భక్తులు ప్రమాదానికి గురికాకుండా చేయడం తదితర సేవలతో భక్తుల మనసులు చురగొన్నట్లు తెలిపారు. ఈ విధంగా సేవలు అందించడానికి సహకరించిన కళాశాల ప్రిన్సిపాల్ ఎం. రమేష్ లింగం, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రామాంజ నేయులు గౌడ్, నరసింహులు లను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జెడ్పీ చైర్మన్ సరిత, ఎం పీపీ రాజారెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి ,పీఏసీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, ఎస్సై రితిరాజ్ , సీడు ఆర్గనైజర్ రాజశేఖర్ రెడ్డి , సర్పంచ్ యాకోబు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఆరు గ్యారంటీలు

- సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి

మల్దకల్ : మండలంలోని ఆయా గ్రామాలలో అర్హులందరికీ ఆరు గ్యారంటీలు అందించేందుకు ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి అన్నారు. శుక్రవారం మల్దకల్ మండలం నేతివాని పల్లి,అడవి రావులచెరువు గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభలలో సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, జెడ్పీటీసీ వై ప్రభాకర్ రెడ్డితో కలసి పాల్గొన్నారు. ముందుగా గ్రామసభలో ప్రజాపాలన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం సింగల్ విండో చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభయహస్తం కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారంటీలను అమలుపరచడానికి అర్హులైన ప్రజల నుంచి ప్రజా పాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులను సేకరించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు పని దినాలలో ప్రణాళిక ప్రకారం గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమాలు నిర్వహించి ఆరు గ్యారంటీలకు సంబంధించి ప్రజల నుంచి వివిధ పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని, కుటుంబం నుంచి ఒకరు వచ్చి దరఖాస్తు చేస్తే సరిపోతుందని, అన్ని పథకాలకు సంబంధించి ఒక దరఖాస్తు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. వివిధ కారణాల వల్ల గ్రామ సభలో దరఖాస్తు చేసుకొని వారు తిరిగి గ్రామ కార్యదర్శికి దరఖాస్తు సమర్పించుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు దారులకు తప్పనిసరిగా రశీదు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ప్రజలనుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి,ఎంపీడీవో కృష్ణయ్య, అధికారులు పాల్గొన్నారు.

గట్టు : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని అంతంపల్లి గ్రామంలో ఆరు గ్యారంటీల పథకం దరఖాస్తు ఫారాన్ని లబ్ధిదారుల నుంచి ఎంపీపీ జే. విజయ్ కుమార్ తీసుకొని అధికారులకు అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారంటీల పథకాలకు దరఖాస్తు ఫారాలని నింపి సంబంధిత అధికారులకు అందజేసి దరఖాస్తు రషీదును తీసుకొని జాగ్రత్తగా భద్రపరుకోవాలని సూచించారు. ఏవైనా సందేహాలు కలిగినట్లయితే కౌంటర్ దగ్గర ఉన్న అధికారిని అడిగి నివృతి చేసుకోవాలన్నారు. అలాగే ఆలూరు, వాయలకుంట తండా గ్రామాల్లో జెడ్పీటీసీ బాసు శ్యామల హనుమంత నాయుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారంటీల పథకం దరఖాస్తు ఫారాన్ని లబ్ధిదారులకు అందజేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ అర్హులైనవారు దరఖాస్తు ఫారాలను పూర్తిచేసి సంబంధిత అధికారులకు అందజేసి దరఖాస్తు రసీదును పొంది జాగ్రత్తగా భద్రపర్చుకోవాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సుబ్రహ్మణ్యం, సర్పంచ్లు కుర్వ మల్లమ్మ, కృష్ణవేణి నరేందర్ నాయక్, ఎంపీటీసీ ఆనంద్ గౌడ్, ఉపసర్పంచ్ దొడ్డి వీరేష్, తిమ్మప్ప, బిరెల్లి నర్సింలు, బసప్ప స్వాములు నాయక్, గోపాల్ నాయక్, సామెలు, ఈరన్న, రాజు, రాముడు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.అలాగే మండలంలోని వాయలకుంట తండా గ్రామంలో జిల్లా జనరల్ సెక్రెటరీ, శీను ఆరు గ్యారంటీల పథకం దరఖాస్తు ఫారాన్ని లబ్ధిదారుల నుంచి అధికారులకు అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ ఉపసర్పంచ్ వీరమ్మ తిక్కయ్య ఎంపీ ఓ మహేష్ పంచాయతీ కార్యదర్శి కృష్ణ గౌడ్ గ్రామ పెద్దలు రామలింగారెడ్డి ముని చంద్ర గౌడ్ రాంరెడ్డి దానప్ప వేమారెడ్డి నర్సింలు ఆంజనేయులు నాగేషు, తహసీల్దార్, ధనంజయ, సీనియర్ అసిస్టెంట్ తిరుమలేష్ , గట్టు ఏపీవో రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు,

ఉండవల్లి : రెండో రోజు ప్రజాపాలన వేదికలో లబ్ధిదారులు దరఖాస్తు పూర్తిస్థాయిలో అందించారు. శుక్రవారం మండలంలోని మరుమనగాల వన్ మునగాల టు గ్రామపంచాయతీలో మొత్తం 440 దరఖాస్తులు వచ్చినట్లు మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి తెలిపారు. మార్మునగల వన్ గ్రామంలో 233 రేషన్ కార్డులగాను 208 దరఖాస్తులు, మారు మునగాల టు గ్రామ పంచాయతీలో 285 రేషన్ కార్డులు గాని 285 దరఖాస్తులు అందించినట్లు తెలిపారు. స్థానిక అధికారులు ప్రజా ప్రతినిధుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శాంతిభద్రతల పర్యవేక్షణలో ఎస్ఐ బాలరాజు ప్రత్యేక చొరవ తీసుకొని నట్లు తెలిపారు. అలాగే మానవపాడు మండలంలోని నారాయణపురం, పెద్దఅందలపాడు గ్రామపంచాయతీలో కాంగ్రెస్ ప్రభుత్వం అందించే ఆరు గారంటీల దరఖాస్తు ఫారాలు లబ్ధిదారులు అధికారులకు అందజేశారు. నారాయణపురం గ్రామంలో 252 రేషన్ కార్డులు గాను 233 దరఖాస్తు అందినట్లు పెద్ద ఆముదాలపాడు గ్రామంలో 245 దరఖాస్తులు అందినట్లు అధికారులు వెల్లడించారు. రెండు టీంలుగా ఏర్పడి స్థానిక అధికారులు ప్రజా ప్రతినిధుల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల అభివృద్ధి అధికారి రమణారావు తెలిపారు.

అలంపూర్ : ప్రజాపాలన కార్యక్రమం రెండో రోజు అలంపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ, 8వ వార్డుల్లో కొనసాగింది. వార్డులోని ప్రజలను నుంచి మహాలక్ష్మి రైతు భరోసా, గృహజ్యోతి, ఇంద్రమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. మునిసిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమవెంకటేష్, వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, మండలంలోని ఊట్కూర్, కోనేరు గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎంపీవో చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా పాలన'ను సద్వినియోగం చేసుకోండి
– ప్రత్యేక అధికారి వీణావాణి

ఊట్కూర్ : ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని (జిల్లా ఫారెస్ట్ అధికారి) ప్రత్యేక అధికారి వీణా వాణి అన్నారు. శుక్రవారం మండలంలోని పులిమామిడి గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన వివరాలను అధికారులు ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి వచ్చిన అభయ హస్తం గ్యారంటీల దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ మురళి , ఎంపీడీవో రమేష్ కుమార్ , ఏపీఎం నిర్మల, అంగన్వాడీ సూపర్వైజర్ గీత, స్థానిక సర్పంచ్ చిన్న సూరయ్య గౌడ్, దరఖాస్తుదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.












ఎన్నికల ఖర్చు వివరాలను అందజేయాలి

- ఎన్నికల వ్యయపరిశీలకులు అభిషేక్ దేవల్



నారాయణపేట టౌన్ : తెలంగాణ శాసనసభ ఎన్నికలకు సంబంధించి నారాయణపేట జిల్లాలోని మక్తల్, నారాయణపేట అసెంబ్లీ నియోజకవర్గాలకు పోటీ చేసిన అభ్యర్థులు తాము ఎన్నికలలో ఖర్చు చేసిన డబ్బు లెక్కల వివరాలను రెండు రోజుల్లో అందజేయాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు అభిషేక్ దేవల్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికలు ముగిసిన తర్వాత పోటీ చేసిన అభ్యర్థుల ఎన్నికల వ్యయం వివరాల కోసం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికలైన తర్వాత ఇప్పటికీ తను మూడోసారి ఇక్కడికి వచ్చానని చెప్పారు. ఎన్నికల్లో గెలుపొందిన వారితో పాటు పోటీ చేసిన మిగతా అభ్యర్థులందరూ ఎన్నికల ఖర్చులకు సంబంధించి అన్ని వివరాలను, రికార్డులను రెండు రోజుల్లో సమర్పించాలని, వాటితో పాటు బ్యాంక్ స్టేట్ మెంట్, ప్రచార ఖర్చులను అందజేయాలని,తాము ఎన్నికల కమీషన్ కు పంపించడం జరుగుతుందని తెలిపారు.వచ్చే నెల 2 న ఆ వివరాలను ఎన్నికల కమిషన్ కు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. చివరి రోజు వరకు వేచి చూడకుండా వెంటనే జిల్లా ఎన్నికల అధికారి(కలెక్టర్) కు ఖర్చుల వివరాలను అంద జేయాలన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో నారాయణపేట నియోజకవర్గం లో 7 మంది అభ్యర్థులు పోటీ చేయగా, మక్తల్ నియోజకవర్గంలో 11 మంది అభ్యర్థులు చేశారని, ఈ రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేసిన ప్రధాన రాజకీయ పార్టీల నాయకులతోపాటు, స్వతంత్ర అభ్యర్థులుగా కూడా తప్పనిసరిగా ఎన్నికల ఖర్చు వివరాలను సమర్పించాలని ఆయన సూచించారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఇప్పటికే 90 శాతం ఎన్నికల ఖర్చు వివరాలను ఇచ్చారని, ఇంకా కొందరు స్వతంత్ర అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చు వివరాలు అందజేయలేదని, అలాంటి వాళ్లకు వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ మాట్లాడుతూ ఎన్నికల నామినేషన్ నుంచి ఫలితాలు వెలువడే వరకు అభ్యర్థులు తాము చేసిన ఖర్చుల వివరాలను ఈ రెండు రోజులలో తప్పని సరిగా ఇవ్వాలన్నారు. ఒకవేళ నిబంధనలు పక్కన పెట్టి ఖర్చుల వివరాలు ఇవ్వక పోతే అభ్యర్థులు తమ సభ్యత్వం కోల్పోవడంతో పాటు మళ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండదని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తెలిపారు. గెలిచిన అభ్యర్థులు అందజేసిన ఖర్చుల వివరాలలో ఒకటి, రెండు వోచర్లు తక్కువగా ఉన్నాయని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన పార్ట్ ఏ, బీ, సీ, రికార్డులను సమర్పించాలని కోరారు. లేని పక్షంలో అర్. టీ. యాక్ట్ 1950 రూల్ 10 ప్రకారం డిస్ క్వాలిఫికేషన్ అవుతుందన్నారు. ఈ రెండు రోజుల పాటు ఎన్నికల ఖర్చు లెక్కలను పరిశీలించి లోటు పాట్లను సరి చేసెందుకు కలెక్టరేట్ పైన మీటింగ్ హల్ లో తమ అధికారులు అందుబాటులో ఉంటారని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు (రెవెన్యూ) జిల్లా కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీవో రామచందర్, జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వహించాలి : డీఎస్పీ



ఊట్కూర్ : ప్రజల మన్ననలు పొందేల విధులు నిర్వహించాలని నారాయణపేట డీ.ఎస్.పీ సత్యనారాయణ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం మక్తల్ పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ కే సత్యనారాయణ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను తనిఖీ చేశారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసులలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. పోలీస్ అధికారులు సిబ్బందితో ఇంట్రాక్టివ్ సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించి,పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకుని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి పరిశీలించడం జరుగు తుందన్నారు. విధి నిర్వహణలో అధికారులు సిబ్బంది పోటీపడి విధులు నిర్వహించాలని, అంకిత భావంతో విధులు నిర్వహించే వారికీ రివార్డులు,అవార్డులు ప్రతినెలా అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఫంక్షనల్ వర్టికల్ వారీగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు, వారు నిర్వహిస్తున్న విధుల పై అడిగి తెలుసుకున్నారు. వర్టికల్ వారీగా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలని, ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకుని తక్షణ సేవలు అందించాలన్నారు. రౌడీలు, కేడీలు, సస్పెక్ట్స్ సంఘ విద్రోహ శక్తులపై నిరంతరం నిఘా ఉంచి, వారి కదలికలను గమనించాలని సూచించారు. దొంగతనాలు నివారించేందుకు రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేసి ముమ్మరంగా గస్తీ నిర్వహించాలని సూచించారు. విధినిర్వహణలో రోల్ క్లారిటీ, గోల్ క్లారిటీ ప్రతి ఒక్కరికీ తెలిసి ఉండాలని సూచించారు. ప్రజల రక్షణపై ఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు. వీపీఓ పోలీస్ ఆఫీసర్ సంబంధిత గ్రామాలను సందర్శించి ప్రజల సమస్యలపై ఆరా తీయాలన్నారు, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సీసీటిఎన్‌ఎస్ (క్రైమ్, క్రిమినల్ ట్రాకింగ్ నెట్ వర్క్ సిస్టం) ద్వారా ప్రతి దరఖాస్తును, ఎఫ్.ఐ.ఆర్‌లను, సీడీఎఫ్, పార్ట్–1, పార్ట్–2 రిమాండ్ సిడి, ఛార్జ్ షీట్, కోర్టు డిస్పోజల్ ఆన్లైన్ లో ప్రతి రోజు ఎంటర్ చేయలని ఆదేశించారు. సాంకేతికపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని కేసులలో శిక్షణ శాతం పెంచాలన్నారు. అధికారులు, సిబ్బంది ప్రొయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలన్నారు. 30 వరకు జరిగే జాతీయ లోక్ అదాలత్ విజయవంతమయ్యేలా ప్రజలకు అవగాహన కల్పించి సమస్యలు పరిష్కరించేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ రామ్‌లాల్ , ఎస్సై పర్వతాలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు జీపీ భవనం ప్రారంభోత్సవం

ఊట్కూర్ : మండలంలోని బిజ్వార్ గ్రామంలో శనివారం గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్నట్లు స్థానిక సర్పంచ్ గవినోళ్ల సావిత్రమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి , పంచాయత్ రాజ్ రూరల్ డౌన్లోడ్ డెవలప్ మెంట్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ చితక్కతో పాటు జిల్లా అధికారులు, ప్రజాప్రతితులు, అధికారులు హాజరవుతున్నట్లు తెలిపారు.

వైద్య శిబిరం విజయవంతం



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని గీత ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో శుక్రవారం హైద్రాబాద్ హెగ్డే ఫటిలిటి హాస్పిటల్ ప్రఖ్యాత స్త్రీ వైద్యనిపుణులు డాక్టర్ రాగసుధ డాక్టర్ గీత పర్యవేక్షణలో సంతానం లేని దంపతులకు ప్రత్యేకంగా ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం నిర్వహించారు. దాదాపు 80మందికి ఉచితంగా స్కానింగ్ రక్త పరీక్షలతో పాటు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్త్రీ వైద్య నిపుణురాలు గీత, రాగసుధలు మాట్లాడుతూ స్త్రీలు తమ జీవన శైలీ మార్చుకోవాలని, సరైన పోషక ఆహార పదార్థాలు తీసుకోవాలని అన్నారు. నేటి కాలంలో స్త్రీలకు ఎక్కువ శాంతం హార్మోన్స్ సమతుల్యత లో పించడం, మగవారు దూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలని సూచించారు.

బెల్ట్‌షాప్‌లను ఎత్తివేయాలి

– పీ వై ఎల్ అధ్యక్ష, కార్యదర్శులు ఈశ్వర్, ప్రతాప్



నారాయణపేటటౌన్: తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్టుగా గ్రామాల్లో బెల్ట్ షాపులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పీవైఎల్ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీ వై ఎల్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విచ్చలవిడిగా గ్రామాల్లో అమలవుతున్న బెల్టు షాపులను తీసేస్తానని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షణీ యమని అన్నారు. బెల్టు షాపులను వెంబడే తొలగించేలా తగు చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దేశంలో చెడు వ్యసనాలకు బానిసై యు వత జీవితాలను నాశనం చేసుకుంటూ కుటుంబాలకు దూరమ వుతు న్నారన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న ఉద్యో గాల ప్రక్రియ మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యవర్గ సమా వేశంలో పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సలీం, ఆనంద్, జిల్లా కార్యవర్గ సభ్యులు, మల్లేష్ అంజిలప్ప, రాము ,మధు, శివ ,బాలకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ భౌతికాయానికి నివాళి

ఊట్కూర్ : మక్తల్ మండలంలోని సంఘంబండ సర్పంచ్ రాజు గుండెపోటు తో ఆకస్మికంగా మృతి చెందారు. దీంతో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నివాళులు రాజు భౌతికాయానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదు కుంటామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంబడి ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణ పేట
శనివారం | డిసెంబర్ 30,2023 | www.navatelangana.com

జిల్లాలో కరోనా కేసులు లేవు

-జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ లాల్

నవ తెలంగాణ కందనూలు

నాగర్ కర్నూలు జిల్లాలో కరోనా వైరస్ పట్ల అప్రమత్తంగానే ఉన్నట్లు జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ సుధాకర్ లాల్ తెలిపారు. జిల్లాలోని అన్ని పీహెచ్సీ లలో రాపిడ్ టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉన్నాయని జలుబు దగ్గు తదితర లక్షణాలు ఎక్కువగా ఉన్నవారు పరీక్షలు చేయించుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు మరోవైపు జలుబు దగ్గు లక్షణాలు ఉన్నవారు మాస్కులను ధరించి సెల్ఫ్ ఐసోలేషన్లో ఉండాలన్నారు. మరీ ఎక్కువ అనిపిస్తే వెంటనే కరోనా పరీక్షలు చేయించుకుని దానికి తగ్గట్టుగా చికిత్స తీసుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా కరోనాకిట్ల కొరత ఏమీ లేదని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో ఎక్కడ కరోనా కేసులు లేవని తెలిపారు. పబ్లిక్ ప్లేస్ లలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని తెలిపారు.

పలువురి బాధితులను పరామర్శించిన మంత్రి జూపల్లి

నవ తెలంగాణ - పెద్దకొత్తపల్లి



బినిమ్స్ హాస్పటల్ లో పలు కారణాలతో చికిత్స పొందుతున్న పలువురు బాధితులను ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి బాధితులను బాధిత కుటుంబాలను శుక్రవారం పరామర్శిం చారు.పెద్ద కొత్తపల్లి మండలం దేవుని తిర్మలపూర్ గ్రామానికి చెందిన వెంకటస్వామి రోడ్ ప్రమాదంలో గాయపడంతో వారిని మంత్రి జూపల్లి పరామర్శించారు.అదే మండలంలోని చిన్నకొత్తపల్లి గ్రామానికి చెందిన గుమ్మకొండ రమేష్ తండ్రి నరసింహ లంగ్స్ ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. అలాగే మహా సముద్రం గ్రామానికి చెందిన నాగలక్ష్మి ఫిట్స్ వచ్చి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స పొందుతున్నరు. వీరిని మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శించి , వారికి మనోధైర్యాన్ని కల్పించారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లకు ఆదేశించారు.

సిగ్నల్స్ పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

కమాన్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య వనపర్తి పట్టణంలో కమాన్ సెంటర్లో ట్రాఫిక్ సమస్యతో ద్విచక్ర వాహనాదాల్లో పాదాచారులు ఇబ్బందులకు గురవుతున్నారని ఈ రోడ్డుపైనే కూరగాయల వ్యాపారస్తులు వ్యాపారాలు చేసుకుంటారని ఈ రోడ్డు దారి నిరంతరం రద్దీగా ఉంటుందని భారీ వాహనం వచ్చిందంటే ఈ రోడ్డు మొత్తం ట్రాఫిక్ జామ్ తో నిండుతుందని రోడ్డు మధ్యలో పెద్ద వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల ప్రజలకు తలనొప్పిగా మారిందని గతంలో టౌన్ ఎస్ఐ వెంకటేష్ గౌడ్ సీఐ సూర్య నాయక్ ట్రాఫిక్ సమస్య లేకుండా నివారణ చర్యలు తీసుకున్నారని కమాన్ చౌరస్తాలో భారీ వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల కమాన్ సెంటర్ నుండి ఇందిరా పార్క్ వరకు ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఎంఏ ఖాదర్ బాషా తెలిపారు వెంటనే పోలీసులు చర్యలు తీసుకొని కమాన్ చౌరస్తాలో అదేవిధంగా రాజీవ్ చౌక్ లో ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేయడం లేదని వాహనదారులు అడ్డగోలుగా నడుపుతున్నారని వెంటనే సిగ్నల్స్ పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు

పభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి

- స్పెషల్ ఆఫీసర్ తహసీల్దార్ రంగారెడ్డి
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని వెల్జాల్‌లో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన అభయ హస్తం దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్పెషల్ ఆఫీసర్ తహసీల్దార్ రంగారెడ్డి, జడ్పీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారెంటీ పథకాలు అర్హులైన నిరుపేదలందరూ ఉపయోగించుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈ విద్యాసాగర్, ఏఈ కటార్య నాయక్, ఆర్ఐ మంజుల,ఏఈఓ శిరీష, ఈసీ కృష్ణయ్య, సువర్ణ, ఆశావర్కర్లు నాయకులు వార్డు సభ్యులు యాదయ్య, విజయ్ కుమార్, నాయకులు అశోక్, బుచ్చయ్య రాజు, కృష్ణయ్య గౌడ్, అంజి రెడ్డి, జంగయ్య, పాపయ్య, రాజేందర్ రెడ్డి, షఫీ, రవి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

- దేవునిపడకల్ సర్పంచ్ శ్రీశైలం



నవతెలంగాణ-తలకొండపల్లి

6 గ్యారెంటీల పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని మండల పరిధిలోని దేవునిపకడల్ సర్పంచ్ శ్రీశైలం తెలిపారు. గురువారం దరఖాస్తు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 6 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో శ్రీను, మల్లేష్, స్వామి, సత్య బాలకిష్టి గ్రామ పెద్దలు, అధికారులు జంగయ్య, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు

- కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి
- కడ్తాల్ మండలంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఆమనగల్

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా పాలనలో అర్హులైన ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసేందుకు నిర్వహిస్తున్న దరఖాస్తుల స్వీకరణలో భాగంగా గురువారం కడ్తాల్ మండలంలోని మక్తమాధారం గ్రామంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతి లబ్దిదారునికి అందజేయాలనే లక్ష్యంతోనే ప్రజల వద్దకే పాలనతో సంబందిత అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ఆయన చెప్పుకొచ్చారు. జనవరి 6వ తేదీ వరకు వారం రోజుల పాటు కొనసాగే ఈ కార్యక్రమంలో లబ్దిదారులు అందరు పాల్గొని దరఖాస్తులు అందజేయాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఆమనగల్ మున్సిపాలిటీ, ఆమనగల్, కడ్తాల్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో సంబంధిత అధికారులు ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించి లబ్దిదారులనుంచి దరఖాస్తులు స్వీకరించారు. సర్పంచ్ ముద్వెంటి సులోచన సాయిలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమ్లి మోత్యా నాయక్, ఎంపీటీసీ సభ్యులు మంజుల చంద్రమౌళి, తహసీల్దార్ ముంతాజ్, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, ట్రాన్స్ కో డీఈ శ్రీనివాసులు, ఏఈ నరేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిచ్యా నాయక్, నాయకులు మహేందర్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

జాతరో..జాతర

- పురాతన ఆలయాలకు తరలివస్తోన్న ప్రజలు
- క్షీణ దశకు చేరిన వాటిని పునర్నిర్మాణంలో నాయకులు
- దొరల వల్లనే జాతరకు పునరుజీవణం





చలికాలం వచ్చిందంటే చాల గ్రామాలల్లో నెలకొన్న పురాతన కాలం నాటి ఆలయాలకు జనం తరలివస్తోన్నారు. క్షీణ దశకు చేరుకున్న వాటిని కొందరు పునర్నిర్మాణం చేసి పూర్వ వైభవం తెస్తున్నారు. కోట్లు ఖర్చు చేసి పాత కాలం నాటి గుర్తులకు జీవం పోస్తున్నారు. మహమ్మదాబాద్ మండలం చౌదరిపల్లి గ్రామంలో వెలసిన హనుమాన్ దేవాలయమును కోట్లు ఖర్చు చేసి పునరుద్దరణ చేయడంతో జనం తండోప తండాలుగా తరలి వస్తున్నారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో మన్నెంకొండ,సిరసనగండ్ల, మామిళ్లపల్లి,ఉమామహేశ్వరం, గద్వాల, కురుమూర్తి, రామగిరి, చౌదరిపల్లి వీర హనుమాన్ దేవాలయాలు మనకు చరిత్రను తెలియ జేస్తోంది. ముఖ్యంగా డిసెంబరు, జనవరిలో ఆలయాలలో జరిగే ఉత్సవాలకు వేలాది మంది తరలివస్తోందన్నారు. మహమ్మదాబాద్ మండలం చౌదరిపల్లి గ్రామంలో వెలిసిన బలబీమ రామాంజనేయ స్వామి దేవాలయం ఉంది. ఈ దేవాలయానికి చుట్టు పక్కల 10 గ్రామాల నుంచి బక్తులు వస్తుంటారు.ఇక్కడ రథాలు జరుగుతాయి. ముఖ్యంగా పెళ్లిలు కాని వారు, బోరు బావులు తవ్వేవారు. ఇంకా విదేశీ ప్రయాణంతో పాటు కొత్త వాహనాలను కొనుగోలు చేసేవారు సైతం ఇక్కడికి వచ్చి మొక్కుకుంటారు.

రూ.6 కోట్లతో నిర్మాణం

ఇదే గ్రామానికి చెందిన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఐక్యతా పౌండేషన్ ట్రస్టు పేరుతో అనేక సేవా కార్యక్రమాలు చేసేవారు. కల్వకుర్తి నియోజక వర్గం వెల్దండ మండలం చౌదరిపల్లి గ్రామవాసి ఉన్నత చదువులు చదవి అమెరికా వెల్లారు. సొంత గడ్డకు మేలు చేయాలన్న తలంపుతో ఇండియా వచ్చి పౌండేషన్ పేరుతో సేవా కార్యక్రమాలు చేశారు. విద్య, వైద్యం, గ్రామానికి సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్యార్థులకు ఫీజులు ఇలా అనేక సేవలు చేశారు. తాజాగా మహమ్మదాబాద్ మండలం చౌదరిపల్లి గ్రామంలో వెలిసిన బలబీమ ఆంజనేయ స్వామి ఆలయాన్ని నిర్మాణం చేపట్టారు. రూ. 6 కోట్లతో పనులు మొదలు పెట్టారు. ఇప్పటికే పనులు 70 శాతం పూర్తయ్యాయి.



ఇప్పుడు ప్రజల రద్దీ పెరిగింది.



మేము చిన్న తనం నుండి చూస్తున్నాం. ఈ దేవాలయం జాతర ఇప్పుడు పెరిగింది. అనేక సమస్యలతో ఇక్కిడికి వస్తే.. పరిష్కారం అవుతాయి. ఏడాదికోసారి మా సమస్యలను విన్నవించుకొని పోతాం. వచ్చే ఏడాదికి మల్లీ వచ్చి ఇచ్చిన మొక్కులను తీర్చుకుంటాం.

లక్ష్మమ్మ, చెన్నమ్మలు చౌదరపల్లి, మహమ్మదాబాద్

కాలగర్బంలో కలువకూడదనే...



ఆలయ నిర్మాణం కోసం మా కుటుంబ సభ్యులు సైతం పాటు బడ్డారు. ఆలయ చరిత్రతో పాటు మా పెద్దలను గౌరవించడానికే ఈ ఆలయ నిర్మాణం చేపట్టాము. ఇక్కడి దేవాలయం వల్ల ఈ ప్రాంత ప్రజలకు మొక్కి మొక్కులు తీరుతాయన్న నమ్మకం ఉంది.

సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి
ఐక్యతాపౌండేషన్ చైర్మెన్, కల్వకుర్తి

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ప్రజల వద్దకే పరిపాలన దిశగా అడుగులు.
- ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి.



నవతెలంగాణ - ఊరుకొండ

ప్రజల సంక్షేమం కోసమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిందని.. ప్రజల వద్దకే పరిపాలన రావాలనే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. గురువారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఊర్కొండ మండలంలోని గుడిగానిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమానికి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ముఖ్యఅతిథిగా ప్రజలతో మాట్లాడారు. పేద ప్రజలకు నాణ్యమైన పరిపాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు గ్రామాలలో ఉండే నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలనే ఉద్దేశంతో ఈ నూతన కార్యక్రమానికి శ్రీకారంచుట్టారని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజిత కృష్ణయ్య అధ్యక్షతన గ్రామ ప్రజలందరూ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ఎమ్మెల్యే గ్రామంలోని పురవీధుల గుండా తిరుగుతూ గ్రామ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా పాలన కొనసాగుతుందని ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ రజిత కృష్ణయ్య, మాదారం సర్పంచ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి, టైగర్ జంగయ్య మాదిగ, శేఖర్ రెడ్డి, జంగమ్మ జంగయ్య, అయుబ్ పాషా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనను పకడ్బందీగా నిర్వహించాలి



నవతెలంగాణ- కందనూలు

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం 6 గ్యారెంటీల పథకాలను అమలు చేయుటం జరుగుతుందని, ప్రభుత్వం అమలు చేసే ఆరు గ్యారెంటీల పథకాలను పకడ్బందీగా అమలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ కూచకుళ్ళ దామోధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లాలో పలు మున్సిపాలిటీ వార్డులలో పర్యటించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారుల నుంచి అధికారులు తీసుకుంటున్న ధరఖాస్తులను పరిశీలించారు. నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ లోని 9,13,19,21 వార్డు లలో ఎమ్మెల్సీ కూచకుళ్ళ దామోధర్ రెడ్డి పర్యటించారు. లబ్ధిదారుల ధరఖాస్తులను పరిశీలించారు. తాడూరు మండలం యాదిరెడ్డి పల్లి గ్రామంలో ఎమ్మెల్సీ కూచకుళ్ళ దామోధర్ రెడ్డి ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కూచకుళ్ళ దామోధర్ రెడ్డి మాట్లాడుతూ మహలక్ష్మీ పథకంలో అర్హులైన మహిళలకు రూ. 2500 రూపాయల ను అందజేయడం జరుగుతుందన్నారు. రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ ను అందజేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రైతు భరోసా పథకంలో రైతులకు, కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు సహాయము చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారి చేసిందన్నారు. గృహ జ్యోతి, చేయూత, యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలను అర్హులైన ప్రజలకు వర్థింపజేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

స్పష్టత లేని కాంగ్రెస్ 6 గ్యారంటీలు..

- బీఆర్ఎస్ పార్టీ వెల్దండ మండల యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి..



నవ తెలంగాణ వెల్దండ

నూతనంగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన ఆరోగ్యారెంటీలపై స్పష్టత లేదని బిఆర్ఎస్ పార్టీ వెల్దండ మండల యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి అన్నారు. శుక్రవారం వెల్దండ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత నెల సెప్టెంబర్ 17 న తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ విజయ భేరి సభలో సోనియా గాంధీ చేతుల మీదుగా అసెంబ్లీ ఎన్నికల్లో గెలువడం కోసం ఆరు గ్యారంటీ పథకాలను ప్రకటించి ఎన్నికల్లో గెలుపొందిన విషయం ప్రజలకు తెలుసు అన్నారు. కానీ ఎన్నికలో గెలిచిన తరువాత కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను విస్మరిస్తున్నా విషయం స్పష్టంగా కనిపిస్తుందన్నారు.

సి ఎం రేవంత్ రెడ్డి మంత్రివర్యులు సమక్షంలో ఆరు గ్యారంటీ ల దరఖాస్తు పత్రాన్ని విడుదల చేసిన అందులో యువ వికాసం గురించి ఎలాంటి ఊసే లేకపోవడం అదృష్టకరమన్నారు. అలాగే పట్టాదారు రైతులను, కౌలు రైతులను ఎలా గుర్తిస్తారు అనేది స్పష్టంగా లేదన్నారు. ప్రధానంగా ప్రజా పాలన దరఖాస్తుల విషయంలో కొత్త రేషన్ కార్డులు ప్రస్తావన నే లేదు. రేషన్ కార్డులు ఉంటేనే ఆరు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవాలి అనే నిబంధన పెట్టడ్డం విడ్డురామన్నారు. రేషన్ కార్డులు లేని వారు ఎలా ఆరు గ్యారంటీలకు దరఖాస్తులు చేసుకోవాలి తెలియక ప్రజలు గందరగోళానికి గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ తెలంగాణ ప్రజలను ప్రలోభ పెట్టి వచ్చే లోక్ సభ, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడానికే అని మనందరికీ స్పష్టంగా కనబడు తుదన్నారు. ఎవరైన్ని చేసిన వచ్చే లోకసభ స్థానిక , సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ మళ్లీ తప్పక సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లంపల్లి ఉపసర్పంచ్ రాజు నాయక్, మండల నాయకులు గజిని శ్రీను, కృపానందం, రఘు గౌడ్, దశరథం లు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించిన మాజీ మంత్రి

నవ తెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా పరిధిలోని అచ్యుతాపురం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి మాతృమూర్తి పెరాలసిస్ గుండె జబ్బుతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ హోలిస్టిక్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న ఆమెను వనపర్తి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆమెను పరామర్శించి ఆమెకు ధైర్యాన్ని ఇచ్చారు అనంతరం వైద్యుల తో ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు

ఎమ్మెల్యే చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న నాగవరం నిఖిత

నవతెలంగాణ-బంట్వారం

బంట్వారం మండల పరిధిలోని నాగవరం తండకు చెందిన జె. నికిత బుధవారం తాండూరులో జరిగిన అథ్లెటిక్స్‌లో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకుంది. అదేవిధంగా ఆమె గుజరాత్‌లో జరిగే అథ్లెటిక్స్‌లో నేషనల్‌కు ఎంపిక కావడం జరిగింది. కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్లో 8వ తరగతి చదువుతుంది. చిన్నప్పటి నుంచి నేషనల్ ఇంటర్నేషనల్ గోల్డ్ మెడల్ సాధించాలనే ఆమె కళ నెరవేరింది. వీరి తల్లిదండ్రులు చందర్ నాయక్, బుజ్జి బాయ్ వీరి కుటుంబం చాలా పేద కుటుంబం తల్లిదండ్రులు వ్యవసాయం చేసుకుంటూ ఆమెను అథ్లెటిక్స్‌లో ఛాంపియన్‌షిప్ చేయాలని వీరి కల నెరవేరడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

జిల్లా న్యాయమూర్తిని కలిసిన అదనపు కలెక్టర్

నవ తెలంగాణ వనపర్తి రూరల్

శుక్రవారం నాడు వనపర్తి జిల్లా న్యాయమూర్తి ఎం ఆర్ సునితను వనపర్తి జిల్లాకు నూతనంగా నియామకమైన అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా న్యాయమూర్తి అదనపు కలెక్టర్కు అభినందనలు తెలిపారు.

ఇంటర్మీడియట్ పరీక్ష ఫీజు గడువు పెంచాలి

నవతెలంగాణ- కొల్లాపూర్

ఇంటర్మీడియట్ పరీక్ష ఫీజు పొడిగించే విషయంపై కోరిన శ్రీ గాయత్రి ఎడ్యుకేషన్ చైర్మన్ సూరగౌని శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం హైదరాబాదులో నూతనంగా నియమితులైన బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ సెక్రటరీ శృతి ఓజా ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు సందర్భంగా విషయం తెలుపుతూఇంటర్మీడియట్ పరీక్ష ఫీజు గడువు మరొకసారి పెంచి విద్యార్థులు తమ విలువైన సంవత్సరాన్ని కోల్పోకుండా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో కళాశాలల యాజమాన్యాలు,అధ్యాపక బృందాలు, పాల్గొన్నారు.

చూచి రాతతో విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీయవచ్చు

- ఆమనగల్ ఎస్ఐ బాల్ రామ్
- చూచిరాత పరీక్షల విజేతలకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-ఆమనగల్

చూచి రాత పరీక్షతో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయవచ్చని ఆమనగల్ ఎస్ఐ బాల్ రామ్ అన్నారు. ఇటీవల ఆమనగల్ పట్టణంలో జ్ఞాన వాహిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన చూచి రాత పరీక్షలో విజయం సాధించిన విద్యార్థులకు గురువారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్ఐ బాల్ రామ్ హాజరై మాట్లాడారు. విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించేందుకు ఇలాంటి పోటీ పరీక్షలు ఉపయోగపడతాయని చెప్పుకొచ్చారు. ఇలాంటి విన్నూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్న జ్ఞాన వాహిని ఫౌండేషన్ సభ్యులను ఆయన అభినందించారు. పరీక్షల్లో పూర్వపు ఆమనగల్ సమితి పరిధిలోని ఆమనగల్ కడ్తాల్ తలకొండపల్లి మాడ్గుల మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతితో పాటు జ్ఞాపికలు అందజేశారు. అదేవిధంగా ఎస్ఐ బాల్ రామ్‌ను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు బి.శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, కోశాధికారి రవీంద్ర నాథ్, సభ్యులు రంగారావు, కాడిగె సత్యం, నరసింహ, యాదగిరి, రామలక్ష్మయ్య, సతీష్, దినేష్, గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ (విశ్రాంత ఉపాధ్యాయులు) రామకృష్ణ, జగదీష్, జాస్మిన్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.